ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts

సంపుటి - 03 సంచిక -104 శనివారం 1ఆగస్టు 2026

# టేకాఫ్‌కు సిద్ధం..






## నేడు భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించనున్న ప్రధాని మోదీ



- మోదీ జీ మీ కోసం ఎదురుచూస్తున్నాం: సీఎం చంద్రబాబు
- భారీ భద్రత.. 7,000 మంది పోలీసుల మోహరింపు
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖద్వారంగా ఈ విమానాశ్రయం
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**భోగాపురం, జూలై 31,(రిపబ్లిక్ న్యూస్):** "ఉత్తరాంధ్ర టేకాఫ్‌కు సిద్ధమైంది... మోదీ జీ, మీ రాక కోసం ఎదురుచూస్తున్నాం" అంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నానికి ఇప్పుడు రెక్కలొచ్చాయని, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఈ ప్రాంత అభివృద్ధికి ముఖద్వారంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రధాని మోదీ పర్యటనపై ఫేస్ బుక్ వేదికగా చంద్రబాబు ఈ విధంగా స్పందించారు.విజయనగరం జిల్లా భోగాపురం మండలంలో నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (ఆగస్టు 1) లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఉత్తరాంధ్రకు మౌలిక వసతుల కల్పనలో ఇదొక కీలక ముందడుగు అని ప్రధాని మోదీ అభివర్ణించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు.ప్రధాని పర్యటన సందర్భంగా విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సుమారు 7,000 మంది పోలీసు సిబ్బందిని భద్రతా విధుల్లో మోహరించారు. ప్రారంభోత్సవానికి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నియంత్రణ, ఇతర సౌకర్యాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ విమానాశ్రయం రాకతో ఉత్తరాంధ్రకు పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షితమవుతాయని కూటమి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. 2లో.

## విద్య, పెట్టుబడులే ప్రధాన అజెండా

- ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా సహాయ మంత్రి జూలియన్ హిల్
- గన్నవరం ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం పలికిన మంత్రులు లోకేశ్, టీజీ భరత్



2లో.

## 45 లక్షల ఓట్ల తొలగింపు



- ఏపీలో ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసిన ఎన్నికల సంఘం
- ప్రత్యేక సవరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 45 లక్షల ఓట్ల తొలగింపు
- పేర్ల నమోదు, అభ్యంతరాలకు ఆగస్టు 30 వరకు అవకాశం
- అక్టోబర్ 3న ఓటర్ల తుది జాబితాను ప్రచురించనున్న ఈసీ



**అమరావతి జూలై 31,(రిపబ్లిక్ న్యూస్):** ఏపీలో ఓటర్ల జాబితాలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక ముమ్మర సవరణ అనంతరం దాదాపు 45 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగిస్తూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఈరోజు ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. మరణించిన వారు, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు హక్కు కలిగి ఉన్న వారి పేర్లను ఈ జాబితా నుంచి తొలగించినట్లు అధికారులు తెలిపారు.రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) వివేక్ యాదవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు.మిగతా 2లో...

## కారుణ్య నియామకాలకు పెళ్లైన కుమార్తెలు అర్హులే

- వివాహితులైన కుమార్తెలకు ఉద్యోగ హక్కు: కారుణ్య నియామకంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు
- విడాకులు తీసుకున్న వారికే అర్హత అనే నిబంధన రాజ్యాంగ విరుద్ధమని తీర్పు
- కుమారులు, కుమార్తెల మధ్య వివక్ష చూపరాదని తేల్చిచెప్పిన ధర్మాసనం
- పిటిషనర్ అభ్యర్థనను 8 వారాల్లోగా పరిశీలించాలని జీహెచ్ఎంసీ ప్రభుత్వానికి ఆదేశం



2లో.

## బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది కన్నుమూత

- చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి
- అభిమాన నాయకుడు మరణంతో విషాదం

**వరంగల్, జూలై 31,(రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ ఉద్యమ కెరటం, కేసీఆర్ ప్రధాన అనుచరుడు, నర్సంపేట రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన రైతు బాంధవుడు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర సాధనలో తనదైన ముద్ర వేసి అందరి మన్ననలు పొందిన ఉద్యమ నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇకలేరు. ఈ వార్తను నర్సంపేట ప్రజలే కాదు,మిగతా 2లో...





## తెలంగాణలో మరోమారు సర్ గడువు పొడిగింపు

- మరో వారం రోజులు పొడిస్తూ ఇసి ఆదేశాలు
- ఆగస్ట్ 10 వరకు పొడగించినట్లు వెల్లడి



**హైదరాబాద్, జూలై 31,(రిపబ్లిక్ న్యూస్):** కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని మరోమారు పొడిగించింది. ఆగస్టు 10 వ తేదీ వరకు ఓటర్లు తమ వివరాలను బీఎల్‌వో లకు అందజేయాలని స్పష్టం చేసింది. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆగస్టు 17న డ్రాఫ్ట్ పబ్లికేషన్‌ను విడుదల చేస్తామని సెప్టెంబర్మిగతా 2లో...

## ప్రపంచ స్థాయి పెట్టుబడి కేంద్రంగా హైదరాబాద్

- దేశ జీడీపీలో తెలంగాణ వాటాను పదిశాతం పెంచడమే లక్ష్యం
- పెట్టుబడులకు తెలంగాణ అనుకూలమైన ప్రదేశం
- సిఐఐ ప్రతినిధుల భేటీలో సీఎం రేవంత్ రెడ్డి



2లో.

# తెలంగాణలో మరోమారు సర్ గడువు పొడిగింపు

**మొదటిపేజీ తరువాయి**

16వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామని వివరించింది. ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు క్లెయిములను అభ్యంతరాలను పరిష్కరిస్తామని , అక్టోబర్19న ఫైనల్ పబ్లికేషన్‌ను విడుదల చేస్తామని వెల్లడించింది. ఈ మేరకు తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ గడువును మరోసారి పొడిగించారు. ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించే గడువును ఆగస్టు 10 వరకు పొడిగించారు. ఆగస్టు 3న ముగియాల్సిన గడువును 10వ తేదీ వరకు పొడిగిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. తొలుత

ఈ గడువు జులై 24 వరకే ఉండగా ఆగస్టు 3కు పొడిగించారు. తాజాగా ఆ తేదీని ఆగస్టు 10కి మార్పు చేశారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 77.12 శాతం ఎన్యూమరేషన్ పూర్తయిందని ఈసీఐ తెలిపింది. హైదరాబాద్ జిల్లాలో 56.31 శాతం, రంగారెడ్డిలో 63.43, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 61.37 శాతం పూర్తయినట్లు పేర్కొంది. ఇదిలావుంటే కేంద్ర ఎన్నికల సంఘం సెక్రటరీ నవీన్ కుమార్ తెలంగాణలో పర్యటించారు. సర్ ప్రక్రియను సమీక్షించేందుకు ఆయన రాష్ట్రానికి వచ్చారు. అంతకుముందు ఆయనకు తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి, అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వాసం వెంకటేశ్వర రెడ్డి స్వాగతం పలికారు. నవీన్ కుమార్ సుదర్శన్‌రెడ్డితో రాష్ట్రంలో జరుగుతున్న 'సర్' ప్రక్రియ పురోగతిపై చర్చించారు. అనంతరం జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎలక్షన్ ఆఫీసుకు వెళ్లి అధికారులతో మాట్లాడారు.

# విద్య, పెట్టుబడులేప్రధాన అజెండా

**ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా సహాయ మంత్రి జూలియన్ హిల్**

**గన్నవరం ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం పలికిన మంత్రులు లోకేశ్, టీజీ భరత్**



**అమరావతి జూలై 31,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్, ఆస్ట్రేలియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే దిశగా కీలక అడుగు పడింది. ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్య, పౌరసత్వ వ్యవహారాల సహాయ మంత్రి జూలియన్ హిల్ శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటనకు విచ్చేశారు. గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఘన స్వాగతం లభించింది.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ కలిసి జూలియన్ హిల్‌కు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ పర్యటన వివరాలను మంత్రి లోకేశ్ తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. ఆస్ట్రేలియా మంత్రితో జరగనున్న చర్చలు ఫలవంతం అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అంతర్జాతీయ విద్య, నైపుణ్యాలు, ఆవిష్కరణలు, పెట్టుబడుల వంటి కీలక రంగాల్లో ఇరుపక్షాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత పటిష్ఠం చేసుకోవడంపై ఈ పర్యటనలో ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు లోకేశ్ తెలిపారు. ఈ పర్యటన ద్వారా ఏపీ, ఆస్ట్రేలియా మధ్య సహకారం కొత్త పుంతలు తొక్కుతుందని అధికారులు భావిస్తున్నారు.

# కారుణ్య నియామకాలకు పెళ్లైన కుమార్తెలు అర్హులే

**ఢిల్లీ జూలై 31,(రిపబ్లిక్ న్యూస్):**
కారుణ్య నియామకాలకు సంబంధించి సుప్రీంకోర్టు అత్యంత కీలకమైన తీర్పును వెలువరించింది. వివాహిత అనే కారణంతో కుమార్తెకు కారుణ్య నియామకాన్ని నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం శుక్రవారం స్పష్టం చేసింది. కేవలం విడాకులు తీసుకున్న లేదా భర్త నుంచి విడిపోయిన కుమార్తెలకు మాత్రమే ఈ అవకాశం కల్పించే ప్రభుత్వ నిబంధనలు చెల్లవని తేల్చిచెప్పింది. ఇటువంటి వర్గీకరణ రాజ్యాంగంలోని అధికరణ 14 ప్రకారం కల్పించిన సమానత్వ హక్కుకు పూర్తి విరుద్ధమని న్యాయస్థానం పేర్కొంది.బీహార్ ప్రభుత్వానికి చెందిన 2014 నాటి విధానాన్ని సవాలు చేస్తూ సయారా ఖాతూన్, ఆమె కుమార్తె దాఖలు చేసిన అప్పీల్‌పై జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ప్రసన్న బి. వరాలేతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. తండ్రి మరణానంతరం ఉద్యోగం కోసం కుమార్తె చేసుకున్న దరఖాస్తును తొలుత బీహార్ ప్రభుత్వం, అనంతరం పాట్నా హైకోర్టు తిరస్కరించడంతో బాధిత కుటుంబం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. "కుమారులు, కుమార్తెల మధ్య ఎలాంటి వివక్ష చూపినా అది రాజ్యాంగబద్ధం కాదు. వివాహం తర్వాత కుమార్తెకు పుట్టింటితో బంధం తెగిపోతుందని, ఆమె కేవలం భర్తపైనే ఆధారపడి జీవిస్తుందని భావించడం తగదు" అని అభిప్రాయపడింది. కేవలం సాంకేతిక కారణాలను సాకుగా చూపి దరఖాస్తులను తిరస్కరించడం సరికాదని స్పష్టం చేసింది. మృతుడి సోదరుడు తొలుత అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ, అనంతరం నిరభ్యంతర పత్రం సమర్పించిన విషయాన్ని కోర్టు పరిగణనలోకి తీసుకుంది.పాట్నా హైకోర్టు ఉత్తర్వులను, బీహార్ ప్రభుత్వ నిర్ణయాన్ని కొట్టివేసిన సుప్రీంకోర్టు పిటిషనర్ అభ్యర్థనను ఎనిమిది వారాల్లోగా మెరిట్ ప్రాతిపదికన పునఃపరిశీలించాలని అధికారులను ఆదేశించింది. కారుణ్య నియామకాలకు కుటుంబ ఆర్థిక స్థితిగతులు, అవసరాలే ప్రామాణికం కావాలని, వివాహ స్థితి కాదని ఈ తీర్పు ద్వారా సర్వోన్నత న్యాయస్థానం పునరుద్ఘాటించింది.

# కొత్తగా రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులు

**ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్లు**

**పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు**

**కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్వినీ వైష్ణవ్**



**న్యూఢిల్లీ,జూలై 31,(రిపబ్లిక్ న్యూస్):**కంద్ర కేబినెట్ నేడు రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ వివరాలను మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. మొత్తం 4,50,988 కోట్ల రూపాయల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు. ఇప్పటికే తలసరి సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో భారత్ మొదటి స్థానంలో ఉందని మంత్రి అన్నారు. ఈ పథకం కింద డ్యామ్‌లు, సరస్సులపై ఫ్లోటింగ్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి 5000 మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశిరచుకున్నామని అన్నారు. రాబోయే ఐదేళ్లల్లో ఎ÷-లోటింగ్ సోలార్ ప్యానెల్ విద్యుత్ ఉత్పత్తిని 7 రెట్లు పెంచుతామని చెప్పారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు కేటాయించి నట్టు మంత్రి తెలిపారు. 2026-2030 మధ్య కాలానికి ఈ మొత్తాన్ని కేటాయించినట్టు తెలిపారు. ఇక సముద్ర మంథన్ పథకానికి 84,084 కోట్ల రూపాయలను కేంద్రం కేటాయించింది. 2030-31 వరకూ ఈ మొత్తాన్ని వినియోగించనున్నారు. సముద్రం అడుగున దాగున్న ముడిచమురు, సహజవాయువు వనరుల గుర్తింపు కోసం కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఖేలో ఇండియా పథకానికి సంబంధించి కేంద్రం రాబోయే ఐదేళ్ల కాలానికి రూ.29,054 కోట్లు కేటాయించిందని కూడా మంత్రి తెలిపారు. యూనీ డైరెక్షనల్ ట్విన్ ట్యూబ్ టన్నుల్స్ నిర్మాణానికి 9,779 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు.

# టేకాఫ్‌కు సిద్ధం..

**భోగాపురం, జూలై 31,(రిపబ్లిక్ న్యూస్):**
భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభంతో ఉత్తరాంధ్ర భవిష్యత్తు, ముఖచిత్రం పూర్తిగా మారిపోనుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. అల్లూరి సీతారామరాజు భోగాపురం విమానాశ్రయం వద్ద మీడియాతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఒక గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి, ఉపాధి, రవాణా, పర్యాటకం, సాంస్కృతిక అభివృద్ధికి దోహదపడే అనేక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మూడు లక్షలకు పైగా ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

## మహిళల అద్భుతం..

**థింసా నృత్యంతో గిన్నిస్ బుక్ రికార్డు**





ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా భోగాపురంలో గిరిజన విద్యార్థినులు, మహిళలు చారిత్రాత్మక ఘనత సాధించారు. సుమారు 13,000 మంది ఏకకాలంలో సంప్రదాయ థింసా నృత్యం చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డును నెలకొల్పారు. భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ ప్రాంగణం ఈ అద్భుత ప్రదర్శనకు వేదికగా నిలిచింది. రేపు ప్రధాని నరేంద్ర మోదీ భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న సంగతి తెలిసిందే. ఆయనకు 13 వేల మందితో థింసా నృత్యం ప్రదర్శించడం ద్వారా స్వాగతం పలకనున్నారు. అందుకు సన్నాహకంగా ఇవాళ థింసా నృత్య ప్రదర్శన రిహార్సల్ చేపట్టారు.

మన్యం ప్రాంత గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ సంకీర్ణ ప్రభుత్వం ఈ భారీ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో వివిధ ఐటీడీఏ పాఠశాలలకు చెందిన గిరిజన విద్యార్థినులు, మహిళలు పాల్గొన్నారు. వారంతా సంప్రదాయబద్ధంగా గులాబీ రంగు, ఆకుపచ్చ అంచు చీరలను ధరించి, ఎంతో లయబద్ధంగా థింసా నృత్యం చేసి ఆకట్టుకున్నారు.

ఈ మహా ప్రదర్శనను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారులు అక్కడే ఉండి పర్యవేక్షించారు. నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ప్రదర్శన జరిగిందని నిర్ధారించుకున్న తర్వాత, దీనిని అధికారికంగా ప్రపంచ రికార్డుగా ప్రకటించారు. ప్రభుత్వ పక్షాన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గిన్నిస్ రికార్డు సర్టిఫికెట్‌ను అందుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి కూడా గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రోజుల తరబడి కఠోర సాధన చేసి ఈ రికార్డును సాధించిన మహిళలు, వారికి శిక్షణ ఇచ్చిన సిబ్బంది, అధికారులను మంత్రి అభినందించారు. గిరిజన కళారూపాలను ప్రపంచ వేదికపైకి తీసుకెళ్లేందుకు చేసిన ఈ ప్రయత్నాన్ని ఆమె ప్రశంసించారు.

# బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది కన్నుమూత

**మొదటిపేజీ తరువాయి**

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు సైతం జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ నెల 26న తీవ్రమైన గుండెపోటు రావడంతో వెంటనే హనుమకొండలోని రోహిణి ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్, మరో మాజీ మంత్రి హరీశ్ రావు దగ్గరుండి హైదరాబాద్‌కు తరలించారు. గత ఐదు రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున ఉదయం 12 గంటల 51 నిమిషాలకు కన్నుమూశారు. తమ అభిమాన నాయకుడు, ఉద్యమ సారథి పెద్ది సుదర్శన్ రెడ్డి ఇకలేరనే విషయాన్ని నర్సంపేటతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు నమ్మలేకపోతున్నారు. పెద్ది అకాల మరణం వరంగల్ జిల్లాలో విషాదాన్ని నింపింది. ఆయన మృతికి ఉమ్మడి వరంగల్‌తో పాటు యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా తమ నివాళులు అర్పిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి మండలం నుంచి జడ్పీటీసీగా గెలుపొందిన పెద్ది సుదర్శన్ రెడ్డి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) టీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత కాంగ్రెస్‌కు రాజీనామా చేసి టీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ నేత కేసీఆర్ వెంటే నడిచారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన నాయకుల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెద్ది సుదర్శన్ రెడ్డి మొదటి వరుసలో నిలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ సాధన కోసం ప్రపంచ స్థాయిలో రికార్డు సృష్టించిన భారీ బహిరంగ సభను వరంగల్‌లోని ప్రకాశ్‌రెడ్డిపేటలో పెద్ది సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ప్రధాన సభల బాధ్యతలను ఉద్యమ నేత కేసీఆర్ పెద్ది సుదర్శన్ రెడ్డికే అప్పగించేవారు. ఎల్కతుర్తిలో జరిగిన టీఆర్ఎస్ భారీ సభ కూడా ఆయన నిర్వహణలోనే జరిగింది.అధికారంలో ఉన్నామా లేదా అనేది కాదు? ప్రజలకు ఏమి చేశామనేదే ముఖ్యం అనే భావనతో పనిచేసిన నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి. 2014లో నర్సంపేట నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు సహకారంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట నియోజకవర్గానికి దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తీసుకొచ్చి, పాకాల సరస్సును నింపి నర్సంపేట ప్రజల గుండెల్లో రైతు బాంధవుడిగా చిరస్మరణీయమైన ముద్ర వేశారు. మాదన్నపేట వాగుపై సిద్దాం నిర్మించి, నర్సంపేట నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా కృషి చేశారు. రైతు బాంధవుడిగా సుదర్శన్ రెడ్డి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి మనసులో చెరగని ముద్ర వేశారు.

# 45 లక్షల ఓట్ల తొలగింపు

**మొదటిపేజీ తరువాయి**

ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. తొలగించిన ఓట్లలో శాశ్వతంగా చిరునామా మారిన లేదా అందుబాటులో లేని వారు 22.30 లక్షల మంది ఉన్నారు. మరణించిన వారివి 15.22 లక్షల ఓట్లు కాగా, రెండు లేదా అంతకంటే ఎక్కువ చోట్ల ఓటు హక్కు నమోదు చేసుకున్న 7.37 లక్షల మంది ఓట్లను కూడా తొలగించారు. ఈ సవరణ ప్రక్రియను జూన్ 15 నుంచి జూలై 24 వరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పకడ్బందీగా నిర్వహించారు.ఈ సవరణ ప్రక్రియలో భాగంగా రాష్ట్రంలోని మొత్తం 4,16,27,694 మంది ఓటర్లకు గాను 3.71 కోట్ల మంది (89.22%) నుంచి బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఎన్యూమరేషన్ ఫారాలను సేకరించారు. మిగిలిన 44.89 లక్షల మంది ఓటర్లు వారి చిరునామాలో అందుబాటులో లేకపోవడం, ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లడం, ఫారాలు సమర్పించకపోవడం లేదా ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఇష్టపడకపోవడం వంటి కారణాల వల్ల వారి వివరాలను సేకరించలేకపోయినట్లు సీఈఓ వివరించారు.అయితే, జాబితా నుంచి పేర్లు తొలగిపోయిన అర్హులైన ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వివేక్ యాదవ్ స్పష్టం చేశారు. అలాంటి వారు తమ ఓటు హక్కును తిరిగి పొందేందుకు అవకాశం కల్పించారు. ఇవాళ్టి నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌లను స్వీకరిస్తారు. అర్హులైన వారు నిర్దేశిత డిక్లరేషన్ ఫారంతో పాటు ఫారం-6ను సమర్పించి, తమ పేరును తిరిగి ఓటర్ల జాబితాలో చేర్చుకోవచ్చు. ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓట్లు ఉన్న వారి పేరును వారు కోరుకున్న ఒక్క చోట మాత్రమే ఉంచుతారు.ప్రజల సౌలభ్యం కోసం తొలగించిన ఓటర్ల జాబితాను రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ఈఆర్ఓ/ఏఈఆర్ఓ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాల నోటీస్ బోర్డులపై ప్రదర్శనకు ఉంచారు. అలాగే, సీఈఓ, జిల్లా ఎన్నికల అధికారుల వెబ్‌సైట్లలో కూడా ఈ జాబితాలు అందుబాటులో ఉన్నాయి. వచ్చిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను జూలై 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు పరిష్కరించి, అక్టోబర్ 3న ఓటర్ల తుది జాబితాను ప్రచురిస్తామని వివేక్ యాదవ్ తెలిపారు.ఈ భారీ ప్రక్రియలో జిల్లా ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లు, 46,397 మంది బీఎల్ఓలు సమన్వయంతో పనిచేశారని ఆయన అభినందించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు కూడా ఈ ప్రక్రియలో చురుగ్గా పాల్గొన్నాయని, గతంలో 68,868 మంది బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏ) ఉండగా, ఇప్పుడు వారి సంఖ్య 1,27,868కి పెరగడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

# ప్రపంచ స్థాయి పెట్టుబడి కేంద్రంగా హైదరాబాద్

**దేశ జీడీపీలో తెలంగాణ వాటాను పదిశాతం పెంచడమే లక్ష్యం**

**పెట్టుబడులకు తెలంగాణ అనుకూలమైన ప్రదేశం**

**సిఐఐ ప్రతినిధుల భేటీలో సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,జూలై 31,(రిపబ్లిక్ న్యూస్):**
హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. టోక్యో, న్యూయార్క్‌తో పోటీ పడే తెలంగాణ తమ లక్ష్యమని పేర్కొన్నారు. శుక్రవారం మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సీఐఐ నార్తర్న్ రీజినల్ కౌన్సిల్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు రామకృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. పెట్టుబడులకు అత్యంత సురక్షిత రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. రండి... తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి అని పిలుపునిచ్చారు. 2047 నాటికి తెలంగాణ రైజింగ్ చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని వ్యాఖ్యానించారు.

దేశ జీడీపీలో తెలంగాణ వాటాను పదిశాతానికి పెంచడమే తమ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. 2037 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మారుస్తామని చెప్పుకొచ్చారు. పాలసీ పెరాలసిస్ తెలంగాణలో లేదని అభిప్రాయపడ్డారు. మంచి విధానాలు ఏ పార్టీవైనా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. క్యూర్,ప్యూర్, రేర్ మోడల్‌తో తెలంగాణను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. 360 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్డును పారిశ్రామికంగా విస్తరణ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. భారత్ ఫ్యూచర్ సిటీ మచిలీపట్నం 12 లేన్ల రహదారిగా విస్తరిస్తున్నట్లు వివరించారు. తయారీ, సేవలు, వ్యవసాయ రంగాల్లో భారీ పెట్టుబడులకు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. తెలంగాణకు మూడు బు÷-లలెట్ రైళ్లు రానున్నాయని సీఎం వివరించారు. ఏఐ సునామీకి తగ్గట్లుగా స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో ఉద్యోగ నైపుణ్యాలను పెంచుతున్నామని చెప్పుకొచ్చారు. ఏటీసీల్లో చదివిన వారికి వందశాతం ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. తెలంగాణలో అమెజాన్, అదానీ సంస్థలు భారీ పెట్టుబడులు పెడుతున్నాయని వెల్లడించారు. 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నట్లు వివరించారు. ప్రపంచ టాప్-500 కంపెనీలను తెలంగాణకు తీసుకురావడమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. 'థింక్ గ్లోబల్ ..ఇన్వెస్ట్ లోకల్ అంటూ పెట్టుబడిదారులకు సీఎం పిలుపునిచ్చారు. తెలంగాణ అంటే వ్యాపారమని... ఇప్పుడు రైజింగ్ తెలంగాణ అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.





**ఆళ్లగడ్డ జులై 31 రిపబ్లిక్ న్యూస్** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ వ్యక్తిగత, గ్రామీణ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు.ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ శ్రద్ధగా విని, సంబంధిత అధికారులతో ఫోన్లో వెంటనే మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతి అర్హులైన వ్యక్తికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

## పేదరికం డబ్బుకే ప్రామాణికం.. చదువుకు కాదు

**--మాచాని సోమనాథ్**



**ఎమ్మిగనూరు, జూలై 31,( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**పేదరికం అనేది డబ్బుకే ప్రామాణికమని, చదువుకు కాదని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి, మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు మాచాని సోమనాథ్ అన్నారు.

శుక్రవారం ఎమ్మిగనూరులోని మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముందు పద్మశ్రీ మాచాని సోమప్ప, మాచాని రామన్న చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాచాని సోమనాథ్ మాట్లాడుతూ, ట్రస్ట్ తరపున ప్రతి ఏడాది పేద విద్యార్థులకు విద్యా సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మంచి స్థాయికి చేరిన తర్వాత తమలాగే మరికొందరు పేద విద్యార్థులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు తారకేష్, శివన్న, లలిత జైన్, గడిగే సుధాకర్, వీజీర్ కొండయ్య, శ్రీనివాసులు, కృష్ణయ్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓం శాంతి సర్కిల్‌లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలి

**: హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు పందికోన ఈరన్న**



**ఎమ్మిగనూర, జులై, 31,(ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** పట్టణంలోని ఓం శాంతి సర్కిల్ ప్రమాదాలకు నిలయంగా మారిందని, వెంటనే ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేసి రహదారి భద్రతా చర్యలు చేపట్టాలని హ్యూమన్ రైట్స్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు పందికోన ఈరన్న ప్రభుత్వ అధికారులను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్‌హెచ్-167 జాతీయ రహదారిపై వాహనాలు అధిక వేగంతో ప్రయాణించడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ముఖ్యంగా నాలుగు రోడ్లు కలిసే ప్రధాన కూడలిగా ఉన్న ఓం శాంతి సర్కిల్ వద్ద మిలిటరీ కాలనీ, టీబీపీ కాలనీ, వెంకటాపురం, శిల్పా ఎస్టేట్, న్యూ ఇందిరానగర్ కాలనీల నుంచి ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు పాఠశాలలకు వెళ్లి వస్తుంటారని తెలిపారు.విద్యార్థులు, ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఓం శాంతి సర్కిల్‌లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయడంతో పాటు, మున్సిపల్ పరిధిలోని ప్రధాన రహదారులపై స్పీడ్ బ్రేకర్లు నిర్మించి వాహనాల వేగాన్ని నియంత్రించాలని సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో తాహసిల్దారుకు జర్నలిస్టుల వినతిపత్రం.**



**ఆళ్లగడ్డ జులై 31 రిపబ్లిక్ న్యూస్**
రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆళ్లగడ్డ తాలూకా అధ్యక్షులు కరణం శ్రీనివాసరావు, రాష్ట్ర సభ్యులు ముల్లా నిజాముద్దీన్, కోశాధికారి నాగరాజు అన్నారు. జర్నలిస్టుల కోరికల దినోత్సవం సందర్భంగా ఆళ్లగడ్డ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం జర్నలిస్టులు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తాసిల్దార్ జ్యోతి రత్న కుమారికి వినతిపత్రం సమర్పించారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి సిహెచ్ బ్రహ్మం, ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓబులం ప్రసాద్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులు అందరికీ ఇంటి స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులందరికీ పెన్షన్ ఇవ్వాలన్నారు. జర్నలిస్టులను అసంఘటిత కార్మికులుగా గుర్తించి బీమాను వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఇస్మాయిల్ బేగ్, మహమ్మద్ హుస్సేన్, అక్షింతల శ్రీనివాసులు, టీవీఎస్ వి ప్రసాద్, డిడి భాష, ఏబీఎన్ సురేష్, వల్లంకొండు సాయి సుదర్శన్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.ద

## బోయకొండ గంగమ్మ దేవస్థానంలో వాల్మీకుల రౌండ్ టేబుల్ సమావేశం

**చైర్మన్ పదవి వాల్మీకులకు కేటాయించాలని వినతి**




**చౌడేపల్లి ప్రతినిధి జూలై 31 రిపబ్లిక్ న్యూస్** బోయకొండ శ్రీ గంగమ్మ తల్లి సన్నిధిలో 'వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి' ఆధ్వర్యంలో వాల్మీకుల రౌండ్ టేబుల్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి బోయ కుల పెద్దలు నాయకులు హాజరై తమ సమస్యలను, డిమాండ్లను మీడియా ద్వారా ప్రభుత్వం ముందు ఉంచారు.సమావేశం అనంతరం మీడియా ప్రతినిధులతో వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి నాయకుడు గంపల గంగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, పుంగనూరు ఇన్చార్జ్ బాబు రెడ్డి, మాజీ ఇన్చార్జ్ వెంకటరమణ రాజు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి పుంగనూరు నియోజకవర్గ నాయకులు రమేష్ రెడ్డిలకు తన సమస్యను వెల్లడించారు బోయకొండ గంగమ్మ దేవస్థాన కమిటీలలో తరతరాలుగా శ్రమిస్తూ, అభివృద్ధికి తోడ్పడిన తమ వాల్మీకి కులస్తులకు బీసీ సామాజిక వర్గాలకు దేవస్థాన కమిటీ సభ్యత్వాలు, పదవుల్లో తగిన గుర్తింపు భాగస్వామ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. 1984 కాలంలో స్థానిక నూతన కాలువ రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయం నుంచి తమ గ్రామం పూర్వీకులు గంఫల గంగప్ప తదితరులు కొండపైకి విద్యుత్ స్తంభాలు మోసిన విషయాన్ని గుర్తు చేశారు తమ తాతలు తండ్రుల కాలం నుంచి ఆలయ అభివృద్ధికి అనేక కృషి చేసినట్లు ఆయన వివరించారు ఆనాటి కష్టానికి ఆనవాళ్ళు నేటికీ ఉన్నాయని తెలిపారు దేవస్థాన పదవులను ఎవరికో ఒకరికే పరిమితం చేయకుండా, బహుజనులు, బీసీ కులాలవారు ప్రజా సంఘాల నాయకులందరినీ కలుపుకుని పోయేలా పెద్ద మనసుతో తమకు అవకాశం కల్పించాలని, అమ్మవారి సేవ చేసుకునే భాగ్యం అందించాలని కోరారు. బోయకొండ చైర్మన్గా తనకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరుతున్నారు వాల్మీకి సంఘం తరపున సైతం గంపల గంగరాజుకు బోయకొండ పదవి అప్పగించాలని కోరుతున్నట్లుగా వివరించారు ఈ కార్యక్రమంలో వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు అద్దాల నాగరాజు, నరసింహులు, గణేష్, గౌరమ్మ, అనిల్, ప్రసాద్, ఎర్రబాబు, చిత్తూరు, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల నాయకులు పాల్గొన్నారు

## ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధి లోని పెద్ద చింతకుంట గ్రామంలో హత్య

**సొంత తమ్ముడిపై గొడ్డలితో దాడి చేసిన అన్న.**



**ఆళ్లగడ్డ క్రైమ్ న్యూస్ జులై 31 రిపబ్లిక్ న్యూస్**
ఆళ్లగడ్డ మండలం పెద్ద చింతకుంట లో సొంత తమ్ముడు మధు శేఖర్ (37) ను అన్న మద్దిలేటి గొడ్డలితో దాడి చేసి హత్య చేశాడు. చాలా కాలం క్రితం భార్య వదిలేసి వెళ్లడంతో మధుశేఖర్ మద్యానికి బానిస అయ్యాడు. గత రాత్రి మద్యం తాగేందుకు డబ్బుల కోసం తల్లిదండ్రులతో ఘర్షణ జరిగింది. అన్న మద్దిలేటి చెప్పడంతోనే తల్లిదండ్రులు తనకు డబ్బులు ఇవ్వడం లేదని భావించిన మధు శేఖర్ అన్న ఇంటి వద్దకు వెళ్లి గొడవ పెట్టుకున్నాడు. నిగ్రహం కోల్పోయిన అన్న మద్దిలేటి గొడ్డలితో తమ్ముడు మధు శేఖర్ పై దాడి చేశాడు. తీవ్ర గాయాలైన మధు శేఖరును అంబులెన్స్ లో ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తెల్లవారుజామున మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

## వైసిపి మండల యూత్ ప్రెసిడెంట్ గా దొర్నిపాటి ఇజాజ్.



**ఆళ్లగడ్డ జులై 31 రిపబ్లిక్ న్యూస్**
ఆళ్లగడ్డ తాలూకా శిరువెళ్ల గ్రామానికి చెందిన యువకుడు ఉత్సాహవంతుడు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే జగనన్న సైనికుడు గంగుల వీరాభి మాని అయినటువంటి దొర్నిపాటి ఇజాజ్ ను శిరివెళ్ల మండల యూత్ ప్రెసిడెంట్ గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియమించింది. ఈ సందర్భంగా శిరివెళ్ల మైనారిటీ కోటలో బలమైన వర్గం నుండి యువకుడిని యూత్ ప్రెసిడెంట్ గా ఎన్నుకోవడం పట్ల యువకుల్లో ఆనందోత్సవాలు వెల్లువెత్తుతాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో గాని ప్రతిపక్షంలో ఉన్న నేటి పరిస్థితుల్లో గాని పార్టీ పిలుపును అందుకొని కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ఇజాజ్ సఫలీకృతం అయినట్లు పార్టీ గుర్తించి యూత్ ప్రెసిడెంట్ గా సముచిత స్థానం కల్పించిందని శిరివెళ్ల మండల యూత్ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా దొర్నిపాటి ఇజాజ్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు తనకు మండల యూత్ ప్రెసిడెంట్ గా పార్టీలో సముచిత స్థానం కల్పించినందుకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజాప్రతినిధులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళా ఎస్ఐని అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-టీడీపీ జిల్లా ప్రతినిధి నరవ శశిరేఖ**



**ఎమ్మిగనూరు ,జులై, 31,(ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
శ్రీకాకుళం జిల్లాలో విధి నిర్వహణలో ఉన్న మహిళా ఎస్ఐ పట్ల అనుచితంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దకడబూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీసు అధికారిని అవమానించడం చట్టాన్ని, మహిళా గౌరవాన్ని కించపరచడమేనని అన్నారు. మహిళల పట్ల అవమానకరంగా ప్రవర్తించడం కొందరు వైఎస్సార్‌సీపీ నాయకులకు, కార్యకర్తలకు సంస్కృతిగా మారిందని విమర్శించారు.మహిళల భద్రత, ఆత్మగౌరవానికి భంగం కలిగించే వారిని కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదని ఆమె స్పష్టం చేశారు. ఘటనపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీసు అధికారులకు తగిన రక్షణ, గౌరవం కల్పించాలని కోరారు

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**-ఏపీడబ్ల్యూజేఎఫ్ నేతల డిమాండ్**

**ఎమ్మిగనూరు, జులై, 31,(ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ గౌరవ అధ్యక్షులు గిప్సన్, దేవేంద్ర మూర్తి, అధ్యక్షుడు షబ్బీర్ డిమాండ్ చేశారు.

శుక్రవారం ఎమ్మిగనూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో "జర్నలిస్టుల డిమాండ్స్ డే" సందర్భంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావడంతో పాటు మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే 60 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులందరికీ పింఛన్ అందించాలని, జర్నలిస్టులను అసంఘటిత కార్మికులుగా గుర్తించి కార్మిక బీమా వర్తింపజేయాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ నిధి, జర్నలిస్టుల సంక్షేమ నిధి కమిటీ, జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపవర్ కమిటీ ఏర్పాటు చేయాలని, మీడియా అకాడమీ గవర్నింగ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ గౌరవ అధ్యక్షుడు దేవేంద్ర మూర్తి, కార్యదర్శి నాగరాజు, శంకర్, సోహెల్, లక్కీ ఖలీల్, వెంకటేష్, సునీల్, రెహమాన్, రాజు, విజయ్, సురేంద్ర, రమేష్, పార్టు, లక్ష్మణ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.ద

## తిప్పాయపల్లె గ్రామంలో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం



**ఓర్వకల్ ప్రతినిధి, జులై 31(రిపబ్లిక్ న్యూస్)** శుక్రవారం రోజు తెలుగు దేశం పార్టీ ఉత్తర్వులు మేరకు పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు ఓర్వకల్ మండలం తిప్పయిపల్లె గ్రామం, బూత్ నెం. 266 పరిధిలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఓర్వకల్ మండల అధ్యక్షులు దుగ్గపూటి నాగిరెడ్డి తెలుగు దేశం పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి వెంకటరామిరెడ్డి , సుధాకర్ రెడ్డి, ఖ్వా, బాషా, ప్రభాకర్ రెడ్డి తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల నిర్వహణపై పర్యవేక్షణ పెంచాలని ప్రజల విజ్ఞప్తి



**ఎమ్మిగనూరు, జులై, 31,(ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారుల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించడం, ప్రీ-స్కూల్ విద్యను అందించడం లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా అంగన్వాడీ పథకాన్ని అమలు చేస్తున్నాయి. దేశంలోని మధ్యతరగతి, పేద కుటుంబాల చిన్నారులకు పోషకాహారం, ప్రాథమిక విద్య అందించేందుకు వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తూ ఈ పథకాన్ని నిర్వహిస్తున్నాయి.ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఒక కార్యకర్త, ఒక ఆయా విధులు నిర్వహిస్తారు. వీరి పనితీరును పర్యవేక్షించేందుకు సూపర్వైజర్లు, సీడీపీవోలు నియమించబడ్డారు. మూడేళ్లు దాటిన చిన్నారులను కేంద్రాల్లో చేర్చుకుని ప్రీ-స్కూల్ విద్య అందించడంతో పాటు ప్రాథమిక విద్యకు సిద్ధం చేసే కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పిల్లలను కేంద్రంలో ఉంచి పౌష్టికాహారం, రోజుకు ఒక గుడ్డు, బాలామృతం తదితర పోషకాహార పదార్థాలను అందించాల్సి ఉంటుంది.అయితే, కొన్ని ప్రాంతాల్లో బాలామృతం, ఇతర పోషకాహార సరుకుల పంపిణీపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమాలకు అవకాశం కలుగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా బాలామృతం పక్కదారి పట్టి పశువుల దాణాగా విక్రయిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇతర సరుకుల పంపిణీలోనూ అవకతవకలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.ఇటీవల 44వ అంగన్వాడీ కేంద్రంలో రెండేళ్ల బాలుడికి చేతిపై వాతలు, బొబ్బలు ఏర్పడిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనలో బాధిత బాలుడికి లేదా అతని కుటుంబానికి సంబంధిత అధికారులు, సిబ్బంది నుంచి ఎలాంటి భరోసా అందలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అంగన్వాడీ పథకం కొందరి నిర్లక్ష్యం, స్వార్థపూరిత చర్యల వల్ల ప్రజల్లో చెడ్డపేరు తెచ్చుకుంటోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు అన్ని కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేసి, అవకతవకలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ను ప్రజలకు వివరించండి

**ఆలూరు నియోజకవర్గ పరిశీలకుడు తలారి ఆదినారాయణ**







**చిప్పగిరి, జూలై, 31,( రిపబ్లిక్ న్యూస్)** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆలూరు నియోజకవర్గం పరిశీకుడు తలారి ఆదినారాయణ వివరించారు శుక్రవారం చిప్పగిరి మండలం జరిగిన రెండేళ్ల నమ్మకం సంక్షేమ అభివృద్ధి గురించి తెలుగుదేశం పార్టీ కార్యంలో మండల కన్వీనర్ కొండా పురుషోత్తం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు, పరిశీలకుడు మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని బూత్ ఇన్చార్జి లకు, యూనిట్ ఇంచార్జ్ లకు, మండల క్లస్టర్లకు, గ్రామ కమిటీ సభ్యులకు, వివరించారు, అనంతరం గ్రామంలో రెండేళ్ల పరిపాలన గురించి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు, మండల కన్వీనర్ కొండా పురుషోత్తం మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశం మేరకే ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు, సొసైటీ చైర్మన్ కొండ రామాంజినేయులు ,క్లస్టర్ ప్రభాకర్, చిప్పగిరి మాజీ సర్పంచ్ దాసరి గోవిందరాజులు, ఏరూరు మహేష్, రామదుర్గం తిమ్మయ్య, నేమకల్ సన్నప్ప ,సంఘాల చంద్ర, రామదుర్గం రామచంద్ర ,చిప్పగిరి జనార్దన్ స్వామి, భోగేశ్వర స్వామి, అశోక్ యాదవ్, బెల్డోన కోనంకి శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు, నంచర్ల శివలింగ, తిమ్మప్ప, కాజీపురం శీన ,తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోండి

**నీటిని పొదుపుగా వినియోగించాలి: మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా**



**గుత్తి, జూలై 31: (రిపబ్లిక్ న్యూస్)**
ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో పట్టణ ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి. జబ్బార్‌మియా కోరారు. శుక్రవారం ఆయన పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేసి భూగర్భ జలాల పెరుగుదలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. భవిష్యత్‌లో నీటి కొరతను అధిగమించేందుకు ఇప్పటి నుంచే నీటి సంరక్షణపై ప్రజలు దృష్టి సారించాలన్నారు. తాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని, ప్రతి కుటుంబం నీటి సంరక్షణలో భాగస్వామి కావాలని కమిషనర్ జబ్బార్‌మియా కోరారు. వర్షపు నీటిని ఒడిసిపట్టేలా ఇంకుడు గుంతల ఏర్పాటును ప్రోత్సహించి, భూగర్భ జలాల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ధ

# ప్రజల ముంగటకు సంక్షేమ పాలన

**9వ వార్డులో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ పర్యటన**

**కేజీబీవీ జూనియర్ కళాశాల ప్రారంభం**





**గుత్తి, జూలై 31: (రిపబ్లిక్ న్యూస్)**
కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు నాయకులు ఇంటింటికీ వెళ్లారు. గుత్తి పట్టణంలోని 9వ వార్డులో శుక్రవారం గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డులోని ఇళ్లను సందర్శించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నామని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రయోజనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

అనంతరం కేజీబీవీ జూనియర్ కళాశాలను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ ప్రారంభించారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని వారు తెలిపారు. గ్రామీణ, పేద కుటుంబాలకు చెందిన బాలికలకు ఉన్నత విద్య అందుబాటులోకి తీసుకురావడంలో కేజీబీవీ జూనియర్ కళాశాలలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. బాలికలు విద్యలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాలలో అవసరమైన మౌలిక వసతులు, విద్యా సౌకర్యాలపై సంబంధిత అధికారులతో చర్చించి మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ పుణ్యవతి, మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, ఎంపీడీవో ప్రభాకర్ నాయక్, ఆర్ ఐ హనుమాన్ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు బద్రి వలి, కేజీబీవీ ప్రిన్సిపాల్ రుద్రాక్షి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్, లక్ష్మీ రంగయ్య , కిట్ట యాదవ్, 9వ వార్డు ఇంచార్జ్ సుధాకర, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ శ్రీనివాసులు, రమేష్, కృష్ణ, బండగేరి రవి, వేణు, రామకృష్ణ, చిరంజీవి, కోనంకి కృష్ణ, మల్లికార్జున,స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తమ్ముడిని చంపిన కేసులో అన్న అరెస్ట్.

**కేసు నమోదు చేసిన 24గంటల్లో ముద్దాయిని అరెస్ట్ చేసిన పోలీసులు.**



**ఆళ్లగడ్డ జులై 31రిపబ్లిక్ న్యూస్**
ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని దేవరాయపురం గ్రామంలోని దారం మధు శేఖర్ వయస్సు 36సంవత్సరాలు తండ్రి పేరు తిరుపాలు అనే వ్యక్తి మద్యానికి బానిసయి ఉండడంతో అతని భార్య గొడవ పడి కాపురం చేయకుండా పుట్టింటికి వెళ్లి తిరిగి కాపురానికి రానశీదున ఇంకా ఎక్కువగా తాగుతూ గొడవలు పడుతూ తల్లి తండ్రులును వేధిస్తూ ఉండేవాడు నిన్న రాత్రి మద్యం తాగడానికి తండ్రిని డబ్బులు అడిగి వాళ్ళను డబ్బుల కోసం వేదిస్తుంటే తల్లి నాగలక్ష్మమ్మ వీరి పెద్ద కుమారుడయిన దారం బాల మట్టిలేటికి చెప్పి బాధ పడటం జరిగింది 30-07-2026 రోజు రాత్రి సుమారు రెండు గంటల పది నిమిషాల సమయంలో మృతుడు దారం మధు శేకర్ తన అన్న చెప్పడం తోనే తనకు తన తల్లి తండ్రులు డబ్బులు ఇవ్వడం లేదు అనే కోపంతో ఫుల్ గా మద్యం సేవించి తన అన్న ఇంటి దగ్గరికి వెళ్లి గొడవ పెట్టుకున్నాడని కోపం పట్టలేక ముద్దాయు తమ్ముడిని కట్టెతో తలపై, నుదిటిపై కొట్టి తన స్కూటర్ పై తీసుకోని వెళ్లి వాళ్ళ తల్లి తండ్రుల ఇంటి వద్ద వదిలేసి పారిపోయిండని తరువాత తల్లి తండ్రులు మృతుడిని హాస్పిటల్ కు తీసుకోని వెళ్లగా అక్కడి డాక్టర్లు చూసి అప్పటికీ చనిపోయినాడు అని చెప్పినారు అని ఈ విషయం తెలిసి ముద్దయి భయంతో పారిపోయాడు అని కేసు నమోదు చేసిన పోలీసులు ముద్దాయి కోసం గలింపు చేపట్టి 31-07-2026వ తేదీ నాలుగు గంటలసమయంలో ఆళ్లగడ్డ పట్టణం లోని చింతకుంట రస్తా లో ఉన్న అమీర్ బాషా దాల్ మిల్ వద్ద ఆళ్లగడ్డ పట్టణ ఇన్స్ పెక్టర్ జి. వి. నాగరాజారావు, ఎస్ ఐ. బి.చిన్న పీరయ్య మరియు సిబ్బందితో కలిసి పెద్ద మనుషుల సమక్షంలో అరెస్ట్ చేశామని ఇతని నుండి ఒక టీవీఎస్ ×శ్రీ స్కూటీ, ఒక కట్టే. స్వాధీనం చేసుకొన్నామని టౌన్ ఇన్స్ పెక్టర్ జి. వి. నాగరాజారావు తెలిపారు

# ప్రయాణం కాదు ప్రాణం ముఖ్యం

**పోలీసుల వినూత్న ప్రయత్నం**



**చౌడేపల్లి ప్రతినిధి జూలై 31 రిపబ్లిక్ న్యూస్**
ప్రయాణం కాదు ప్రాణం ముఖ్యమం అంటూ స్థానిక పోలీసులు వినూత్న రీతిలో వాహనదారులకు సున్నితంగా తెలియజేస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఉన్నతాధికారుల సూచనల మేరకు తెల్లవారుజామున జరిగే ఘోర రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తమ వంతు కృషి చేస్తున్నారు డ్రైవర్లకు నీరు ఇచ్చి ముఖం కడుక్కొని ఫ్రెష్ కావాలని కోరుతున్నారు సాధారణంగా సుదూర ప్రాంతాల నుంచి వాహనదారులు తెల్లవారుజామున 3 నుంచి 6 గంటల మధ్య నిద్ర మత్తులోకి జారుకుంటున్నారన్న గణాంకాలు ఉన్నాయి దీన్ని గుర్తించిన రక్షకబడులు కేవలం చలాన్లు విధించడమే ధ్యేయంగా కాకుండా మానవత్వంతో వాహనదారుల ప్రాణాలను రక్షించేందుకు ప్రత్యేక డ్రైవ్ ను చేపడుతున్నారు జిల్లా ఎస్ పీ డివిజనల్ పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు బస్టాండు ప్రధాన కోడళ్ళకు తెల్లవారుజామున మూడు గంటలకే చేరుకుంటున్నారు. లారీ బస్సు కారు ఆటో వంటి వాహనాలు రాగానే డ్రైవర్లను మర్యాదగా పలకరిస్తూ వారికి చల్లని నీరందించి కాసేపు వాహనం దిగి మొహం కడుక్కొని ఫ్రెష్ అవ్వాలని కోరుతున్నారు పోలీసుల సరికొత్త స్వరూపుపై వాహనదారులు ముఖ్యంగా రాత్రింబవళ్లు శ్రమించే లారీ డ్రైవర్లు ఆనందం వ్యక్తం చేస్తూ సెల్యూట్ కొట్టి వెళుతున్నారు. కాకి దుస్తుల వెనక ఉన్న మానవత్వాన్ని చాటుతూ ప్రమాదాల నివారణకు వారు తీసుకుంటున్న నిర్ణయం అటు ప్రజలు ఇటు ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు.

# తాగునీటి సరఫరా మెరుగుకు ప్రత్యేక చర్యలు

**సిబ్బందికి డ్రస్‌కోడ్ అమలు పారిశుద్ధ్యంపై కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశాలు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 31)**
నగర ప్రజలకు తాగునీటి సరఫరాను మరింత మెరుగుపరిచేందుకు నగరపాలక సంస్థ యంత్రాంగం సాయశక్తులా కృషి చేస్తోందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. నిర్మల్ నగర్, గురురాఘవేంద్ర నగర్, ఉమామహేశ్వర్ నగర్ తదితర ప్రాంతాల్లో ఆయన విస్తృతంగా పర్యటించి తాగునీటి సరఫరా పరిస్థితులను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.
అధ్వానంగా ఉన్న రహదారుల స్థానంలో డబ్ల్యూబీఎం రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించిన కమిషనర్, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పాత కల్లూరు వద్ద వక్కెర వాగు వంతెన పరిసరాల్లో చెత్తాచెదారం వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఎక్కడా తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. నీటి అవసరాలు, డిమాండ్‌కు అనుగుణంగా సరఫరాను సమన్వయం చేస్తూ సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. తాగునీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న సిబ్బందిని ప్రజలు సులభంగా గుర్తించేలా ప్రత్యేక డ్రస్‌కోడ్ అమలు చేయాలని కమిషనర్ ఆదేశించారు. విధుల్లో ఉన్న సమయంలో సిబ్బంది తప్పనిసరిగా నిర్ణయించిన యూనిఫామ్‌లోనే ఉండాలని, ప్రజలకు సేవలందించే ఉద్యోగులు క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.
పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని, రోడ్లపై చెత్తాచెదారం పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలిగించే సమస్యలను గుర్తించి సత్వరమే పరిష్కరించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డిఈఈలు క్రిష్ణలత, నరేష్, ఏఈలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, షేక్షవలి, ఖాసిం వలి, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# చౌడేపల్లి లో అక్కదేవతలకు పచ్చ



**చౌడేపల్లి ప్రతినిధి జూలై 31 రిపబ్లిక్ న్యూస్**
మండల కేంద్రమైన చౌడేపల్లిలో అక్కదేవతలకు సాంప్రదాయ బద్ధంగా పచ్చ కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామంలోని యువతి యువకులు, పెద్దలు, స్థానిక కమల ఆంజనేయస్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో అక్కగార్లకు పచ్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడి నుంచి ఊరేగింపుగా చిట్రెడ్డిపల్లి వద్దకు మేళ తాళాలతో తరలించి అక్కడ అక్కదేవతలకు పచ్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు

# కర్నూలు ఎంపీడీఓ రఘునాథ్‌కు ఘన వీడ్కోలు సన్మానం

**ప్రజా సేవలో నిజాయితీ, నిబద్ధతకు గుర్తింపుగా సత్కారం: కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ప్రశంసలు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 31)**
కర్నూలు మండలం ఎంపీడీఓ రఘునాథ్ పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన ఘన సన్మాన కార్యక్రమంలో కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొని ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిజాయితీ, నిబద్ధతతో పనిచేసిన రఘునాథ్ ఆదర్శ అధికారిగా గుర్తింపు పొందారని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలోనూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థ అమలులోనూ ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని, అలాంటి సమన్వయానికి రఘునాథ్ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా తన అనుభవాన్ని సమాజ సేవకు వినియోగించి ప్రజలకు మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం రఘునాథ్ కి శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో కూడిన దీర్ఘాయుష్షు కలగాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సుధాకర్ రెడ్డి, రెవెన్యూ మరియు పంచాయతీ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888



# పోలీసు అధికారులకు ప్రత్యేక ధ్యాన శిక్షణ కార్యక్రమం

## మానసిక ప్రశాంతతతోనే సమర్థవంతమైన పోలీసింగ్ రిటైర్డ్ డీజీపీ ఆదిత్య ఆర్య

### విధి నిర్వహణలో ఒత్తిడిని అధిగమించేందుకు ధ్యానం ఎంతో ఉపయోగకరం






**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 31)**పోలీసు అధికారులు, సిబ్బంది మానసిక ప్రశాంతతను పెంపొందించుకొని విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కర్నూలు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ధ్యాన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీజీపీ ఆదిత్య ఆర్య ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని ధ్యానం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆదిత్య ఆర్య మాట్లాడుతూ, పోలీసు విధులు అత్యంత బాధ్యతాయుతమైనవని, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, బందోబస్తు, ఎస్కార్ట్, గార్డ్ డ్యూటీలు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ క్రమంలో విధుల వల్ల కలిగే మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు ధ్యానం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.డాక్టర్ అనంత మాధవ మోహన్ మాట్లాడుతూ, ప్రతిరోజూ కొంత సమయం ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని చెప్పారు. అలాగే నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం మెరుగుపడటంతో పాటు భావోద్వేగ నియంత్రణ కూడా పెంపొందుతుందని వివరించారు.

అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా మాట్లాడుతూ, పోలీసు అధికారులు, సిబ్బంది ధ్యానాన్ని తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా సమానంగా కాపాడుకోవడం ప్రతి పోలీసు సిబ్బందికి అవసరమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, వాలంటరీ టీ. చంద్రశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవతోనే ఆత్మసంతృప్తి

## హెల్త్ సూపర్వైజర్ విజయలక్ష్మకు ఘనంగా వీడ్కోలు



**బండి ఆత్మకూరు, జులై 31, (రిపబ్లిక్ న్యూస్ ) :** ప్రజాసేవతోనే ఆత్మసంతృప్తి లభిస్తుందనీ ప్రభుత్వ అధికారులు అన్నారు. మండలం పరిధిలోని నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా మల్టీపర్పస్ హెల్త్ సూపర్వైజర్ విధులు నిర్వహిస్తున్న సి.విజయలక్ష్మమ్మ పదవీ విరమణ పొందారు. ఈసందర్భంగా స్థానిక వైద్యాధికారులు శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ పి. దినేష్ బాబు, డాక్టర్ సమీరా, ఆరోగ్య విభాగం అధికారి శ కె. వెంకటరమణ, ఆరోగ్య కార్యకర్తలు, ఎంపీహెచ్ఎస్లు, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది ఆమెను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ, విజయలక్ష్మమ్మ తన ఉద్యోగ జీవితమంతా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడంలో విశేష కృషి చేశారని కొనియాడారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల సంరక్షణ, మాతా–శిశు సంక్షేమ కార్యక్రమాలు, టీకా కార్యక్రమాలు, గ్రామాల్లో ఆరోగ్య అవగాహన కల్పించడం వంటి సేవల్లో ఆమె నిబద్ధతతో పనిచేసి అందరికీ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. అనంతరం విజయలక్ష్మమ్మ మాట్లాడుతూ, తన సేవా కాలంలో సహకరించిన వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ జీవితం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఎంపీహెచ్ఎస్లు, ఇతర సిబ్బంది పాల్గొని విజయలక్ష్మమ్మకు ఆప్యాయంగా వీడ్కోలు పలికి, ఆమెకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో కూడిన పదవీ విరమణ జీవితం కలగాలని ఆకాంక్షించారు.

## ఓటర్ల జాబితా, బూత్‌ల మార్పులపై ఆల్ పార్టీల సమావేశం.




**రైల్వే కోడూరు జూలై 31 రిపబ్లిక్ న్యూస్.**రైల్వేకోడూరు తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి ఆల్ పార్టీ సమావేశం నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి మరియు రైల్వే కోడూరు వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు సి.హెచ్. రమేశ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఈ ఆర్ ఓ అధికారి శోభన్ బాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.సమావేశంలో నియోజకవర్గంలోని ఓటర్లు, బూత్ ల మార్పు తదితర సమస్యలపైసందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీతో ప్రత్యేక సర్వే పూర్తవుతున్నందున, వచ్చే నెల నుంచి ముసాయిదా ప్రచురణ ప్రక్రియ ప్రారంభమవుతుందని సూచించారు.స్థానిక ఓటర్ల సౌకర్యం: ప్రతి పంచాయతీ పరిధిలోని ఓటర్లకు, వారు నివసించే ఊరిలోనే ఓటు హక్కు కల్పించేలా బూత్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఒక ఊరి ఓటర్లను వేరే బూత్‌కు మార్చడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఉదాహరణకు 15వ నంబర్ బూత్ విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులకు వివరించారు ధర్మపురం ప్రాంతానికి చెందిన బూత్‌ను ఎంఆర్‌ఓ కార్యాలయం వెనుక భాగానికి మార్చినందున, రైల్వేకోడూరు టౌన్ కి సమీపంలో ఉన్న పాఠశాల వద్దకే ఆ బూత్‌ను పునర్నిర్మించి ఆ ప్రాంత ఓటర్లకు ప్రజలకుసౌకర్యంగ కల్పించాలని కోరారు. నియోజకవర్గంలో నమోదైన 26,046 ఆబ్సెంట్, షిఫ్ట్, మరణాలు ఓటర్ల వివరాలను బూత్ల వారీగా మరియు ఏ ఎస్ డి జాబితా క్లియర్ వివరాలను సమర్పించాలని కోరారు. కార్యక్రమాలు డిఎల్పిఓ తో పాటు ఓబులవారిపల్లి మండల తాసిల్దార్ ఆకుల సిద్దేశ్వర రావు రైల్వేకోడూరు తాసిల్దార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్దే రాష్ట్ర అభివృద్ధికి మూలం.

## ఎంపీడీవో రాజేంద్ర.



**రైల్వే కోడూరు జూలై 31 రిపబ్లిక్ న్యూస్.**

మండలంలోని అధికారులందరూ గ్రామాల అభివృద్ధి పై దృష్టి సారించాలని, గ్రామాల అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధికి మూలం అని ఓబులవారిపల్లె మండలం అభివృద్ధి అధికారి ఎంపీడీవో ఎం వి ఎన్ రాజేంద్ర సమావేశంలో పాల్గొన్న అధికారుల నిర్దేశించి ప్రసంగించారు ఈ సమావేశం మండల కేంద్రం ఓబులవారిపల్లి ఎంపీడీవో సమావేశ భవనంలో శు క్రవారం నిర్వహించడం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల తాసిల్దార్ ఆకుల సిద్దేశ్వర రావు పాల్గొని మండలంలో అపరిస్కృతముగా ఉన్న పలు రెవెన్యూ సమస్యలపై సంబంధిత అధికారులకు సూచనలు సలహాలు చేశారు, ఈ సందర్భంగా ఎంపీడీవో రాజేంద్ర మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతుల కల్పన త్రాగిడేరు రోడ్లు వీధి దీపాలు శుద్ధత పరిశుభ్రత గ్రామాల్లో చెత్త తరలింపు తదితర సమస్యలపై ఆయన అధికారులకు తెలియజేశారు ఈ సమస్యలను ఆయా ప్రాంతాల ప్రజాప్రతినిధులు స్థానిక అధికారులతో కలిసి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలి అన్నారు గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ఆయా పంచాయతీల కార్య దర్శులు చొరవ తీసుకొని గ్రామాల్లోని సమస్యలను ఒడిసిపట్టి సమస్యలను పరిష్కరించాలి అపరస్కృతముగా ఉన్న సమస్యలను మన దృష్టికి తీసుకువస్తే పై అధికారులకు తెలియజేసి ఆయా గ్రామాలలో ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆకుల సిద్దేశ్వర రావు మండల రెవెన్యూ అధికారి మల్లికార్జునెడ్డి డిప్యూటీ ఎంపీడీవో రామ్మోహన్ రెడ్డి హౌసింగ్ ఏఈ ఓబులేసు విద్యుత్ శాఖ ఏఈ కిరణ్, విద్య వైద్య ఆరోగ్య ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేర నియంత్రణే లక్ష్యం

## పోలీసు అధికారులకు ఎస్పీ విక్రాంత్ పాటిల్ దిశానిర్దేశం

### డ్రంక్ అండ్ డ్రైవ్, సైబర్ నేరాలు, మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి -పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశాలు






**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 31)**

జిల్లాలో నేరాల నియంత్రణకు పోలీసులు మరింత సమర్థవంతంగా పనిచేయాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్న నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు.

పోలీస్ స్టేషన్‌ల వారీగా చీటింగ్ కేసులు, వైట్ కాలర్ నేరాల జాబితాను సిద్ధం చేసి వాటి దర్యాప్తు పురోగతిని నిరంతరం సమీక్షించాలని ఎస్పీ సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పూర్తి చేయడంతో పాటు మిస్సింగ్ కేసులు, ప్రాపర్టీ నేరాల దర్యాప్తును పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.

జిల్లాలో కార్డన్ సెర్చ్‌లు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టి నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్, బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని, “స్టాప్‌ఫేస్ వాష్ అండ్ గో” కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, 1930 హెల్ప్‌లైన్‌కు వచ్చిన ఫిర్యాదులు, ఆన్‌లైన్ ఫిర్యాదులు, బ్యాంకుల్లో ఫ్రీజ్ చేసిన నగదు అంశాలను పర్యవేక్షించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మ్యూల్ అకౌంట్లు, ఓటీపీ మోసాలు, డిజిటల్ నేరాలకు సంబంధించిన కేసుల్లో తక్షణ చర్యలు తీసుకుని అవసరమైన చోట ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలని ఆదేశించారు.

బ్యాంకుల్లో రూ.50 వేలకుపైగా ఫ్రీజ్ చేసిన నగదు ఉన్న ఫిర్యాదులపై తప్పనిసరిగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, బ్యాంకులతో సమన్వయం ద్వారా బాధితులకు నగదు తిరిగి అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సీసీఎస్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ప్రాపర్టీ నేరాలను ఛేదించాలని చెప్పారు.

మహిళలపై నేరాలు జరిగిన వెంటనే స్పందించి కేసులు నమోదు చేయడంతో పాటు నిందితులను త్వరితగతిన అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జునరావు, డీఎస్పీలు వెంకట్రామయ్య, రాఘవేంద్ర, దుర్గాప్రసాద్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# హామీలతో కాలయాపన

## రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేపటి రామాంజనేయులు,జిల్లా అధ్యక్షుడు షఫీ - జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం ఎప్పుడు

### రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి ఏపీడబ్ల్యూజేఎఫ్ హెచ్చరిక - ఇళ్ల స్థలాలు, సంక్షేమ పథకాల అమలుకు డిమాండ్






**అనంతపురం కలెక్టరేట్, జూలై 31,(రిపబ్లిక్ న్యూస్):**

జర్నలిస్టుల సంక్షేమాన్ని మరచి ప్రభుత్వాలు హామీలతో కాలయాపన చేస్తున్నారంటూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేపటి రామాంజనేయులు, జిల్లా అధ్యక్షుడు షఫీ మండిపడ్డారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా గుర్తింపు పొందిన జర్నలిస్టుల సమస్యలు మాత్రం దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా, అధికార యంత్రాంగం మారినా జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించి ఇచ్చిన హామీలు అమలులోకి రావడం లేదని విమర్శించారు. జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా శుక్రవారం అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ఎత్తున వినతిపత్రాల కార్యక్రమాలు నిర్వహించి సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు జర్నలిస్టుల డిమాండ్లతో కూడిన సమస్యలను వివరించారు. అందులో భాగంగా అనంతపురం నగరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌కు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేపటి రామాంజనేయులు, జిల్లా అధ్యక్షుడు షఫీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఇదే సమయంలో ఉరవకొండ,రాప్తాడు,శింగనమల,కళ్యాణదుర్గం,




పెనుకొండ,మడకశిర, హిందూపురం, పుట్టపర్తి, సీకేపల్లి ప్రాంతాల్లో అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం కదిరిలో ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్‌ను కలిసి జర్నలిస్టుల సమస్యలను వివరించగా, తాడిపత్రిలో మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

**సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయాలి**

ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేపటి రామాంజనేయులు, జిల్లా అధ్యక్షుడు షఫీ మాట్లాడుతూ ప్రజల తరఫున నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టుల భద్రత నేటి పరిస్థితుల్లో ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నందుకు బెదిరింపులు, దాడులు, తప్పుడు కేసులు ఎదుర్కొంటున్న జర్నలిస్టులను రక్షించేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి ఫిర్యాదులపై వేగంగా స్పందించే వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే పలు రాష్ట్రాల్లో జర్నలిస్టులకు పింఛన్, ఆరోగ్య భద్రత, బీమా, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, అదే విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని, ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, పిల్లల విద్యకు ప్రత్యేక పథకాలు, అత్యవసర సహాయ నిధి ఏర్పాటు చేయాలని కోరారు.

**ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**

ప్రతి ఎన్నికల సమయంలో జర్నలిస్టుల సంక్షేమంపై హామీలు ఇవ్వడం ఆనవాయితీగా మారిందని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలును పూర్తిగా విస్మరిస్తున్నారని నాయకులు విమర్శించారు. ప్రజాప్రతినిధులు సమస్యలపై సానుభూతి వ్యక్తం చేయడం కాకుండా, వాటి పరిష్కారానికి కార్యాచరణ చేపట్టాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి స్పష్టమైన నిర్ణయాలు ప్రకటించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో సూర్య, కేశవ్, ఉపేంద్ర, రాజారెడ్డి, రవీంద్ర, అనిల్‌తో పాటు అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల వివిధ నియోజకవర్గాల ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైవే రోడ్డుకు చెరువు మట్టి తరలింపును అడ్డుకున్న ఆయుకట్టు రైతులు



## ఆందోళనలోగ్రామస్తులు రైతులు.

**రైల్వే కోడూరు జూలై 31 రిపబ్లిక్ న్యూస్.**

కడపతిరుపతి జాతీయ రహదారి నిర్మాణ పనుల కోసం ఓబులవారిపల్లి జిల్లెల్ల మడక చెరువు మట్టిని తరలించడం ఆ యొక్క రైతులు అడ్డుకొని ఆందోళన చేశారు అధికారుల అనుమతులతో మట్టిని తరలిస్తున్నట్లు సమాచారం ఉన్నప్పటికీ, చెరువును గుంతలమయం చేసే విధంగా తవ్వకాలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. చెరువులో మట్టి తవ్వకాలపై రైతులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకుని భారీ యంత్రాలతో తవ్వకాలను నిలిపివేసినట్లు స్థానికులు తెలిపారు. ప్రస్తుతం జాతీయ రహదారి నిర్మాణ పనులకు మట్టి అవసరమనే కారణంతో మళ్లీ తవ్వకాలు కొనసాగుతున్నాయని వారు



ఆరోపిస్తున్నారు.ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీలు సక్రమంగా చెల్లించకుండా ఇష్టారాజ్యంగా మట్టి తరలిస్తున్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. అధికంగా మట్టి తవ్వడం వల్ల చెరువు నీటి నిల్వ సామర్థ్యం దెబ్బతిని, ఆయకట్టు రైతుల సాగునీటి అవసరాలపై ప్రభావం పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.శుక్రవారం ఉదయం కొందరు గ్రామస్థులు మట్టి తరలిస్తున్న వాహనాలను అడ్డుకుని నిరసన తెలిపారు. చెరువు భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, జరుగుతున్న తవ్వకాలపై పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని అధికారులను డిమాండ్ చేశారు.మరోవైపు, ఇరిగేషన్ శాఖ అధికారులు మాత్రం కొలతల ప్రకారమే మట్టిని తొలగిస్తున్నామని, దీనివల్ల చెరువులో నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు భూగర్భ జలాల మట్టం మెరుగుపడే అవకాశం ఉందని వివరిస్తున్నారు.అయితే స్థానికులు





అధికారుల పర్యవేక్షణపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, రెవెన్యూ, గనుల శాఖలు సమగ్ర విచారణ జరిపి నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. జాతీయ రహదారి నిర్మాణ పనులకు ఆటంకం కలగకుండా, అదే సమయంలో చెరువు పరిరక్షణ, ఆయకట్టు రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా అధికారులు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.

# పార్లమెంట్‌ను సాగనివ్వని ...లాఠీఛార్జ్, పెల్లెట్ గన్స్ !



**జూలై 31,(రిపబ్లిక్ న్యూస్):**
పార్లమెంట్ సజావుగా సాగడం లేదు. వారం దాటినా కార్యక్రమాలు చేపట్టలేక పోయారు. కేవలం పేపర్ లీక్ బిల్లు మాత్రం ఆమోదం పొందింది. ఇక అనేకానేక సమస్యలు ఉన్నా వాటిపై చర్చ సాగుతుందన్న నమ్మకం లేదు. ఎందుకంటే గతంలోనూ ఇలాగే సాగింది. గత పార్లమెంట్ రికార్డును పరిశీలిస్తే ఇదే కనిపిస్తుంది.
విపక్షాలు కేవలం ఆందోళనలతో పార్లమెంట్‌ను స్తంభింప చేస్తున్నారు. పార్లమెంట్‌లో లాఠీఛార్జ్÷–పై చర్చకు పట్టుబట్టడం ద్వారా తమ మొండి వైఖరిని కనబరుస్తున్నారు. పార్లమెంట్ బయటా ప్లకార్డులతో ప్రదర్శనలు చేస్తున్నారు. విద్యార్థులపై లాఠీఛార్జ్, పెల్లెట్ గన్స్ వాడడంపై నిలదీస్తున్నారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తుండడంతో సభ సాగడం లేదు. ఇలా ఉభయసభలు రోజూ వాయిదా పడుతూనే ఉన్నాయి. జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళనలపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే బలప్రయోగానికి దిగడంపై ప్రతిపక్ష పార్టీలు హక్కుల సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. అయితే జంతర్ మంతర్ ఘటనలో పలుఉవరు పోలీసులు కూడా తీవ్రంగా గాయపడ్డారు. కొందరి తలలు పగిలాయి. ఎందరో రక్తమోడారు. దీనిపై ఎవ్వరూ మాట్లాడడం లేదని ఆయా కుటుంబాలు వాపోతున్నాయి. ఇదంతా ఒక ఎత్తయితే పోలీసులు రెండురకాల ఒత్తిళ్లను ఎదుర్కొంటుంటారు. ఆందోళనలను అణచివేయడంతో పాటు, తమతను తాము కాపాడుకుంటూ, పై అధికారులను కాపాడాలి. ఈ సందర్భంగా వారు విధిలేని సమయంలో లాఠీఛార్జ్‌కు పాల్పడాల్సి వస్తుంది. ఇకపోతే అనేక సందర్భాల్లో అతిగా కూడా వ్యవహరించిన సంఘటనలు ఉన్నాయి. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత ప్రకారం ఎలాంటి గుంపునైనా చెదరగొట్టడానికి నోటీసులు ఇచ్చిన తర్వాతే బలప్రయోగం చేయాలి. మానవ హక్కుల కమిషన్ నిబంధనల ప్రకారం కౌన్సెలింగ్, హెచ్చరికల తర్వాతే అత్యల్ప బలాన్ని ఉపయోగించాలి. రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులను క్షేత్రస్థాయిలో పోలీసులు పూర్తిగా కాలరాస్తున్నారు. అరెస్టు సమయంలో పాటించాల్సిన చట్టబద్ధమైన పక్రియలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి. అరెస్టు నిబంధనలు ఎల్లప్పుడూ పాటిస్తున్నామని కేవలం 41 శాతం మంది పోలీసులు మాత్రమే అంగీకరిస్తున్నారు. అరెస్టు చేసిన వ్యక్తులకు కారణాలు చెప్పడం, వైద్య పరీక్షలు నిర్వహించడం వంటివి సరిగ్గా జరగడం లేదు. నిందితులు తమ న్యాయవాదిని సంప్రదించే హక్కును శాశ్వతంగా రద్దు చేయాలని 20 శాతం మంది పోలీసులు వాదిస్తున్నారు. లాఠీఛార్జీలు, హింసాత్మక సంఘటనల్లో గాయపడిన పౌరుల లెక్కల విషయంలో అధికారిక గణాంకాలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయి. మానవ హక్కుల ఉల్లంఘనలు, కస్టడీ మరణాల వివరాల సేకరణలో మన డేటా వ్యవస్థ విఫల మవుతోంది. పోలీస్ వ్యవస్థలో సమూల సంస్కరణలు తేకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. పౌరుల హక్కుల రక్షణతో పాటు చట్ట పాలన సక్రమంగా సాగేలా చూడటమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష. ఒత్తిళ్లకు తలొగ్గి అక్రమ మార్గాలను ఎంచుకోవడం పోలీసు వ్యవస్థకే తీవ్ర నష్టం కలిగిస్తుంది. పోలీసులు చట్టానికి లోబడి పనిచేసేలా ఉన్నతాధికారులు, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. శిక్షణ సమయంలో మానవ హక్కుల పట్ల అవగాహన పెంచడం ద్వారానే పౌర హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుంది. కానీ స్టేటస్ ఆఫ్ పోలీసింగ్ ఇన్ ఇండియా 2025 సర్వేలో వెల్లడైన నిజాలు అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి. 17 రాష్ట్రాల్లోని 8,276 మంది పోలీసుల అభిప్రాయాలను సేకరించగా విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. పోలీసు శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఎక్కువ మంది తమ చర్యలపై ఎలాంటి విచారణ ఉండకూడదని భావిస్తున్నారు. ఈ సర్వేలో వెల్లడైన గణాంకాలు దేశంలో పోలీసుల అధికార దుర్వినియోగానికి అద్దం పడుతున్నాయి. సర్వేలో పాల్గొన్న వారిలో 70 శాతానికి పైగా పోలీసులు బాధ్యతల నిర్వహణలో బలప్రయోగం చేసినా తమపై ఎలాంటి శిక్ష పడకూడదని స్పష్టం చేస్తున్నారు. కోర్టు విచారణ లేకుండానే అనుమానితులను అరెస్టు చేసి డిటైన్ చేసే అధికారం పోలీసులకు ఉండాలని 69 శాతం మంది కోరుకుంటున్నారు. ప్రజల్లో భయం పుట్టించడానికి కఠిన పద్ధతులు ఉపయోగించడం అత్యంత అవసరమని 55 శాతం మంది పోలీసులు అభిప్రాయపడ్డారు. నిరసనకారులపై లాఠీఛార్జీలు, టియర్ గ్యాస్ ప్రయోగాలు చూస్తున్నప్పుడు ప్రతీ ఒక్కరి మనసులో మెదిలే ప్రశ్న ఇది. నేరస్థుల పట్ల కఠినంగా వ్యవహరించడానికి సమాజం నుంచి వస్తున్న ఒత్తిడే కారణమని పోలీసులు చెబుతున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో అమాయకులు సైతం పోలీసుల ఆగడాలకు బలవుతున్నారు. నిందితులపై తీవ్రంగా విరుచుకుపడటానికి ప్రజల ఒత్తిడే ప్రధాన కారణమని మూడింట రెండు వంతుల మంది పోలీసులు చెబుతున్నారు. . నేరాల నియంత్రణకు అసాంఘిక శక్తుల ముందస్తు అరెస్టులు చాలా ఉపయోగపడతాయని 48 శాతం మంది స్పష్టం చేశారు. నిర్బంధాల కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలని 43 శాతం మంది కోరుతున్నారు. 2024 రైతు ఆందోళనలు, మణిపూర్ నిరసనల్లో పదుల సంఖ్యలో విద్యార్థులు గాయపడినా ఎన్‌సిఆర్‌బి రికార్డుల్లో కేవలం ఇద్దరేనని చూపించారు. ఈ క్రమంలో ఆందోళనల సమయంలో పోలీసుల తీరును విమర్శించే వారు, వాటిని ఎలా కంట్రోల్ చేయాలో చెప్పాల్సి ఉంది. పోలీసులకు సరైన దిశానిర్దేశం చేయాలి.

# అమెరికా మార్కెట్ చరిత్రలో మైక్రోసాఫ్ట్ రికార్డు

## 450 బిలియన్ డాలర్లు పెరిగిన మార్కెట్ విలువ

**న్యూయార్క్, జూలై 31,(రిపబ్లిక్ న్యూస్):**
అమెరికా మార్కెట్ చరిత్రలోనే మునుపెన్నడూ లేని ఒక అద్భుతమైన రికార్డు నమోదైంది. టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఏకంగా ఒక్క రోజులోనే తన మార్కెట్ విలువకు దాదాపు 450 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.39 లక్షల కోట్లు పెంచుకుని సరికొత్త చరిత్ర సృష్టించింది.వాల్ స్ట్రీట్ ట్రేడింగ్ చరిత్రలో ఏ ఒక్క నమోదిత కంపెనీ కూడా ఒక్క రోజు ఈ స్థాయిలో మార్కెట్ విలువను పెంచుకోలేదు. ఈ సంచలన ర్యాలీతో మైక్రోసాఫ్ట్.. ప్రముఖ ఏఐ చిప్‌మేకర్ 'ఎన్విడియా' ను వెనక్కి నెట్టి ప్రపంచంలోనే అత్యంత విలువైన పబ్లిక్ లిస్టెడ్ కంపెనీగా మళ్లీ తన స్థానాన్ని కైవసం చేసుకుంది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల వెల్లడి తర్వాత మైక్రోసాఫ్ట్ షేర్లు ఒక్కసారిగా 9 శాతం పెరిగాయి. ఫలితంగా ఒక్క రోజులోనే పొందిన ఈ అదనపు మార్కెట్ విలువ, దక్షిణాఫ్రికా, వియత్నాం, టర్కీ వంటి దేశాల మొత్తం స్టాక్ మార్కెట్ విలువల కంటే చాలా పెద్దది కావడం విశేషం. ఈ



చరిత్రాత్మక ర్యాలీ వెనుక ఉన్న ప్రధాన కారణం మైక్రోసాఫ్ట్‌కు చెందిన 'అజూర్' క్లౌడ్ బిజినెస్. విశ్లేషకులు ఊహించిన దానికంటే అజూర్ క్లౌడ్ ఆదాయం మెరుగైన వృద్ధిని కనబరిచింది. గత కొద్ది కాలంగా మైక్రోసాఫ్ట్ ఏఐ మౌలిక వసతులు, డేటా సెంటర్లు, చిప్‌లపై బిలియన్ల కొద్దీ డాలర్లను గుమ్మరిస్తోంది. ఈ భారీ పెట్టుబడులు నిజంగానే లాభాలను తెచ్చిపెడతాయా అనే సందేహాలకు ఈ ఆర్థిక ఫలితాలు స్పష్టమైన సానుకూల సమాధానాన్ని ఇచ్చాయి. రాబోయే త్రైమాసికంలో కూడా ఏఐ–ఆధారిత క్లౌడ్ సేవల డిమాండ్ బలంగా ఉంటుందని కంపెనీ వేసిన అంచనాలు నిజమయ్యాయి. గత కొన్ని నెలలుగా.. టెక్ కంపెనీలు ఏఐ కోసం చేస్తున్న ఖర్చులను తగ్గించుకుంటాయేమోనని ఇన్వెస్టర్లలో ఆందోళన నెలకొంది. అయితే మైక్రోసాఫ్ట్ సాధించిన ఈ విజయం ఆ అనుమానాలను పటాపంచలు చేసింది. కార్పొరేట్ ప్రపంచం ఏఐ సేవలకు భారీగా ఆర్డర్లు ఇస్తోందని, ఆ డిమాండ్‌ను అందుకోగల క్లౌడ్ సంస్థలకు ఇది బంగారు అవకాశమని నిరూపితమైంది. మైక్రోసాఫ్ట్ సాధించిన ఈ రికార్డు వృద్ధి.. ఎన్విడియా, అమెజాన్, ఆల్ఫాబెట్ (గూగుల్) వంటి ఇతర ఏఐ ఆధారిత దిగ్గజాలపై కూడా మార్కెట్ విశ్వాసాన్ని రెట్టింపు చేసింది.

# విదేశీ విద్యార్థులపై ఫీజుల పిడుగు

## లక్ష డాలర్ల ఫీజుపై ట్రంప్ కసరత్తు

**న్యూయార్క్, జూలై 31,(రిపబ్లిక్ న్యూస్):**అంతర్జాతీయ విద్యార్థుల నుంచి ట్రంప్ సర్కారు లక్ష డాలర్ల ఫీజు వసూల్ చేసే ప్రణాళిక వేసింది. అమెరికా వర్సిటీల్లో విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత అక్కడే పని చేయాలను కుంటున్న స్టూడెంట్స్ నుంచి లక్ష డాలర్లు వసూల్ చేసే ఆలోచనలో ట్రంప్ సర్కారు ఉన్నట్లు తెలుస్తోంది. వాల్ స్ట్రీట్ జర్నల్ దీనిపై కథనాన్ని రాసింది. హెచ్1–బీ వీసాదారుల నుంచి లక్ష డాలర్ల ఫీజు వసూల్ చేయాలన్న ప్రతిపాదనను అమెరికా కోర్టు కొట్టివేయడంతో.. ట్రంప్ సర్కారు కొత్త మార్గాన్ని అన్వేషిస్తున్నది. విద్యార్థులకు ఇచ్చే ఎఫ్–1 వీసాలకు ఎక్స్‌టెన్షన్‌గా భావించే ఆప్టికల్ ప్రాక్టికల్ ట్రెనింగ్ వీసాలపై అధిక ఫీజును వసూల్ చేయాలని ఆ దేశ హోంశాఖ భావిస్తున్నట్లు ద వాల్ స్ట్రీట్ జర్నల్ తన కథనంలో వెల్లడించింది. ఓపీటీ ప్రోగ్రామ్ ప్రకారం విదేశీ విద్యార్థులు తాము విద్యను పూర్తి చేసుకున్న ప్రాంతంలో సుమారు మూడేళ్ల వరకు పనిచేసే అవకాశం ఉంటుంది. 2024 నాటి రికార్డుల ప్రకారం సుమారు 4 లక్షల 19వేల విదేశీ విద్యార్థులు ఓపీటీ స్కీమ్ కింద అమెరికాలో పనిచేస్తున్నట్లు తెలిసింది. హెచ్1–బీ వీసాదారులపై లక్ష డాలర్ల ఫీజును వసూల్ చేయడాన్ని అమెరికాలోని టెకీ కంపెనీలు వ్యతిరేకించాయి. అమెరికా వర్సిటీల్లో చదివే విద్యార్థులకు ఆ కంపెనీలే ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంటాయి.

# నేటినుంచి తల్లిపాల వారోత్సవాలు

## తల్లిపాల శ్రేష్ఠతపై అవగాహన

**కర్నూలు, జూలై 31,(రిపబ్లిక్ న్యూస్):**శిశువుల ఆరోగ్యవంతమైన ఎదుగుదల, సంపూర్ణ పోషణకు తల్లిపాలే అత్యుత్తమ ఆహారమనే సందేశాన్ని ప్రతి కుటుంబానికి చేరవేసే లక్ష్యంతో ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను కర్నూలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను వేదికగా చేసుకుని గర్భిణులు, బాలింతలు, కుటుంబ సభ్యుల్లో తల్లిపాల ప్రాధాన్యతపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించనున్నట్లు జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ,సాధికారత అధికారి ప్రగడ విజయ తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి ప్రగడ విజయ వెల్లడించారు. ప్రసవం జరిగిన మొదటి గంటలోనే శిశువుకు తల్లిపాలు పట్టించడం, మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, అనంతరం తగిన అనుబంధ ఆహారంతో పాటు రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించడం ద్వారా శిశువులు ఆరోగ్యంగా ఎదుగుతారని ఆమె వివరించారు. వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు కౌన్సెలింగ్, గ్రామ సభలు, అవగాహన ర్యాలీలు, గృహ సందర్శనలు, ఐఈసీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తల్లిపాల ప్రాధాన్యత, శిశు పోషణ, తల్లి ఆరోగ్యం, కుటుంబ సభ్యుల సహకారం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

# ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు..

**ఋషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్‌లో ఘనంగా భోగాపురం ఎయిర్‌పోర్ట్**

**ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్**

**ఋషికొండ తీరంలో అలరించిన సాండ్ ఆర్ట్, సాంస్కృతిక వేడుకలు..**

**ఆకర్షణీయంగా నిలిచిన భోగాపురం ఎయిర్పోర్ట్ నమూనాతో రూపొందించిన సైకత శిల్పాలు,**

**సాంస్కృతిక ప్రదర్శనలు, సెల్ఫీ పాయింట్లుటూరిజం, కనెక్టివిటీతోనే లక్షలాది ఉద్యోగాలు..**

**అభివృద్ధి బాటలో ఉత్తరాంధ్ర.. పర్యాటక శోభతో మెరిసిన ఋషికొండ: మంత్రి కందుల దుర్గేష్**

**విశాఖపట్నం, జూలై 31,(రిపబ్లిక్ న్యూస్):**
భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ ముందస్తు వేడుకల్లో భాగంగా రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని ఋషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్‌లో "కర్టెన్ రైజర్" కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆగస్టు 1న భారత ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చేతుల మీదుగా భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో.. పర్యాటక శాఖ చేపట్టిన ఈ కర్టెన్ రైజర్ కార్యక్రమం ఆహుతులను, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. "ఉత్తరాంధ్ర ప్రాంతంలో పర్యాటక రంగం అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించాలంటే అభివృద్ధి, రవాణా అనుసంధానత (కనెక్టివిటీ) ఎంతో అవసరం. రైలు, రోడ్డు,




ఆకాశ, జల మార్గాల ద్వారా సమర్థవంతమైన కనెక్టివిటీ ఏర్పడితే పరిశ్రమలు వస్తాయి, పర్యాటకరంగం విస్తరిస్తుంది, తద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ కల్పన జరుగుతుంది. ఈ ప్రాంతానికి అంతర్జాతీయ విమానాశ్రయం రావడం ఎంతో ఆనందదాయకం. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకు "ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు" అని నామకరణం చేశారని గుర్తుచేస్తూ, ప్రజా కలలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని" మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. విమానాశ్రయ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతన్నలకు కృతజ్ఞతలు తెలుపుతూ సైకత శిల్పంలో "థాంక్స్ ఫార్మర్స్" అని సముచితంగా పొందుపరచడం అభినందనీయం అని మంత్రి దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నమూనాను సైకత శిల్పంగా మలచడం అద్భుతంగా ఉందని కొనియాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పచ్చదనం, పరిశుభ్రత, పర్యాటకుల భద్రతకు పెద్దపీట వేస్తూ ఋషికొండ బీచ్ 'బ్లూ ఫ్లాగ్' గుర్తింపు పొందడం గర్వకారణం అని పేర్కొన్నారు. బీచ్‌ను నిరంతరం శుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికుల శ్రమ వల్లే ఈ గుర్తింపు కొనసాగుతోందని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పర్యాటకులు ఎవరూ ప్లాస్టిక్ వ్యర్థాలను బీచ్‌లో పడేసి దీని ఔన్నత్యాన్ని దెబ్బతీయవద్దని, ప్లాస్టిక్ వల్ల గుర్తింపు కోల్పోతే రాష్ట్రానికే అప్రతిష్ట వస్తుందని హితవు పలికారు. ఋషికొండ బీచ్ వద్ద చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారుల ప్రయోజనాలు కాపాడే పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని మంత్రి దుర్గేష్ భరోసా ఇచ్చారు.అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు – సెల్ఫీ పాయింట్లు:దాదాపు 500 మంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ట్రస్ట్ తరఫున చిన్నారులు చేసిన అద్భుతమైన నృత్య కార్యక్రమాలను, గిరిజన నృత్య కళారూపాలను మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. సాంప్రదాయ కోలాటంతో తనకు స్వాగతం పలికిన మహిళామణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం "ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు.. మన ఎయిర్‌పోర్ట్ మన భవిష్యత్" పేరుతో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద, సైకత శిల్పాల వద్ద మంత్రి కందుల దుర్గేష్ ఉత్సాహంగా ఫోటోలు దిగారు. అక్కడ ఏర్పాటు చేసిన సిగ్నేచర్ వాల్‌పై తన సంతకాన్ని తెలుగులో చేశారు.అంతర్జాతీయ పర్యాటకుల రాకను పెంచేందుకు, భోగాపురం ఎయిర్‌పోర్ట్‌తో స్థానిక పర్యాటక రంగానికి ఉన్న అనుసంధానాన్ని వివరిస్తూ పర్యాటక శాఖ రూపొందించిన కార్యక్రమాలు, ఏపీ పర్యాటక విశేషాల ప్రదర్శనలు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ విజయవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించిన ఉత్తరాంధ్ర టూరిజం శాఖాధికారులను మంత్రి దుర్గేష్ అభినందించారు.ఈ వేడుకలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి, టూరిజం అండ్ ట్రావెల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విజయ మోహన్, హోటల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పవన్ కార్తీక్, డివిఎం జగదీష్, జనసేన పార్టీ నాయకులు సందీప్, శ్రీనివాస్ మరియు ఇతర పర్యాటక శాఖ అధికారులు, స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున పర్యాటకులు పాల్గొన్నారు.

# 19 యూనివర్సిటీ పాలకమండళ్లు రద్దు

## నామినేటెడ్ సభ్యులను తొలగిస్తూ ఉత్తర్వులు

**అమరావతి, జూలై 31,(రిపబ్లిక్ న్యూస్):**
ఏపీలోని యూనివర్సిటీల పాలనలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. 19 విశ్వవిద్యాలయాల పాలక మండళ్లను రద్దు చేస్తూ సర్కార్ నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వ హయాంలో నియమించిన నామినేటెడ్ సభ్యులను తొలగించింది. ఈ మేరకు ఆయా విశ్వవిద్యాలయాల గవర్నింగ్ బాడీల రద్దుకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. క్లాజ్–2 కింద నియమితులైన పాలక మండలి సభ్యులపై ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే పదవీ రీత్యా కొనసాగుతున్న సభ్యులకు ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేసింది. క్లాజ్–1 కింద ఉన్న ఎక్స్–ఆఫిషియో సభ్యులు యథావిధిగా కొనసాగుతారని ప్రభుత్వం పేర్కొంది. విశ్వవిద్యాలయాల పాలక మండళ్ల పునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం(ఏయూ)కు కొత్త పాలక మండలిని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాల్లో కూడా కొత్త పాలక మండళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

## రాయికల్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ కట్కామ్ రవీందర్ కమిషనర్ మనోహార్ గౌడ్

**రాయికల్ మండలం జులై,31( రిపబ్లిక్ న్యూస్)**




జగిత్యాల్ జిల్లా రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సర్వ సభ్య సమావేశంలో మొత్తం 11 తీర్మానంలకు గాను పది అంశాలకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు చైర్మన్ కట్కామ్ రవీందర్ అధ్యక్షత జరిగిన సమావేశంలో పట్టణ అభివృద్ధి పారిశుధ్యం ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించిన పలు అంశాలపై సభ్యులు చర్చించి తీర్మాలు చేశారు ఈ సందర్భంగా చైర్మన్ కటకం రవీందర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు పారిశుధ్య నిర్వహణలో డ్రైనేజీల శుభ్రత దోమల నివారణ చర్యలను దళిత సుమలు చేయాలని అధికారులు ఆదేశించారు ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మునిసిపాలిటీ సిబ్బంది కి సహకరించాలని అనంతరం చైర్మన్ రవీందర్ టేబుల్స్ ఎజెండాగా మూడు అంశాలను ప్రతిపాదించగా సభ్యులు వాటికి కూడా ఆమోదం తెలిపారు అభివృద్ధికి సంబంధించిన పలుపనుల పై అభిప్రాయాలు ఇచ్చారు ఈ సమావేశంలో మున్సిపల్ కమిషన్ మనోహర్గౌడ్ కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారుద

## ప్రజా ప్రతినిధులు పారిశుద్ధ్య సిబ్బంది గా మారి మైతాపూర్లో భారీ వర్షానికి మురికి నీరు నిండిన కాలువలను శుభ్రం చేసినవేల. భూషగంగ మల్లయ్య తోగేటి నవీన్ కుమార్ అనుమల్ల సత్యనారాయణ

**రాయికల్ మండలం జూలై,31( రిపబ్లిక్ న్యూస్ )**



ప్రజా ప్రతినిధులు పరిశుద్ధ సిబ్బందిగా మారిన జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మహితాపూర్ గ్రామంలోని రెండవ, మూడవ వార్డులలో వర్షానికి ఇండ్ల లోకి వచ్చిన నీళ్ల తొ వార్డు లలో ఉన్న కొన్ని చోట్ల ఇండ్లకు నీళ్ల తో నిండి వారు పడుతున్న ఇబ్బందులను చూసి వెంటనే స్పందించి అక్కడకు వెళ్లి అట్టి సమస్యలను నీటిని పరిశీలించి గ్రామ పంచాయతీ సెక్రటరీ, కారోబార్ సిబ్బంది తొ పరిశీలించి అట్టి వాటర్ ను తొలగించాలని కోరారు. మరియు మురికి కాలువలోనికి దిగి శుభ్రం చేసి మురికి నీరు పోయే విధంగా పని చేసిన సిబ్బంది పెరుమాళ్లు. మరియుకొన్నిచోట్ల స్వయంగా రంగంలోకి దిగినిండిపోయిన మురికికాలువల దిగి వార్డు సభ్యులు బుసగంగామల్లయ్య తోగిటినవీన్ లు కలిసిపార లు పట్టి మురికి కాలువలు శుభ్రం చేయడం జరిగింది. అలాగే ఇండ్లలోకి చేరిన నీటిని కరెంటు మోటార్ పెట్టి నీటిని బయటకు పంపే ఏర్పాట్లు చేస్తున్న యజమానులు .మరియు వార్డు సభ్యులు బుస గంగా మల్లయ్య తొగిటి నవీన్ కుమార్,మరియు అనుమల్ల సత్యనారాయణ. పంచాయతీ కార్యదర్శ మహేష్ కారోబార్ నరేష్ సిబ్బంది పెరుమాళ్లు రమేష్.. తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మున్సిపల్ పొలంబర్ గుండ్ల భీమయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన అడేపు రాజమౌళి

**రాయికల్ మండలం జూలై,31( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల్ జిల్లా రాయికల్ మున్సిపల్ నీటి సరఫరా ఆపరేటర్ గా గత 13 సంవత్సరాలుగా అవుట్సోర్సింగ్ గుండ్ల భీమయ్య ఆరోగ్యం బాగు లేక మరణించరు పట్టణంలో విధులు సక్రమంగా నిర్వర్తించి చాలామంది ప్రజల మన్ననాలు పొందినాడు గ్రామపంచాయతీ నుండి ప్రస్తుతం మున్సిపల్ వరకు 13 సంవత్సరాలు ప్రజల కొరకు నిరంతరము పైప్ లైన్ చెడిపోతే వెంటనే వెళ్లి నీళ్లు అక్కడ తక్షణమే బాగు చేసి అందరికీ నీళ్లు సమయానికి అందేటట్లు అహర్ని సాలు శ్రమించినాడు ఆయన మరనా వార్త వినగానే మున్సిపల్ చైర్మన్ కట్కాశీరవీందర్ కౌన్సిలర్స్ రాకేష్ నాయక్, పల్లికొండ గంగాధర్, పురె శ్రీధర్, బి ఆర్ ఎస్ కోఆర్డినేటర్ తురుగా శ్రీధర్ రెడ్డి, బత్తిని నాగరాజు,పట్టణ బిఆర్ఎస్ నాయకుడు ఎలిగేటి అనిల్ కుమార్, వారింటికి వెళ్లి పార్థిక దేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించి సంతాపం తెలిపారు తర్వాత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు వాళ్ళ కుటుంబ సభ్యులందరికి ధైర్యము చెప్పరు మున్సిపల్ సిబ్బంది అయినా నరేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, ప్రసాద్ అలాగే ఇంటర్నేషనల్ ఉమెన్స్ అండ్ కౌన్సిల్ జిల్లా శాఖ అధ్యక్షులు అడేపు రాజమౌళి రాయికల్ మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజీ మహేందర్ బాబు సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను ఓదార్చారు

## రాయికల్ మండలంలో పలువురిని పరామర్శించిన మాజీమంత్రి టి జీవన్ రెడ్డి






**రాయికల్ మండలం జులై,31( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలంలోని పలు గ్రామాలలో అనారోగ్యంతో ఉన్న మరియు మరణించిన వారి కుటుంబ సబ్యులను పరామర్శించారు. మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి వారి వెంట యువజన నాయకుడు తాటిపర్తి సి కె రెడ్డి , మాజీ జడ్పీ వైస్ చేర్మెన్ హరిచరన్ రావు,మున్సిపల్ చేర్మెన్ రవి, బర్కం మల్లేశం,గోపి రాజిరెడ్డి,అనిల్,శ్రీధర్ రెడ్డి,రాధకిషన్, కొయ్యేడి మైపాల్,మండ రమేష్,హరీష్ రావు, రవి,బత్తిని నాగరాజు, షకీర్, జగదీష్,నందు నాయక్,మహేష్,రాజు,రంజిత్, నాగుల మహేష్, మైనార్టీ నాయకులు మహమ్మద్ షంషీర్ తదితర నాయకులు పాల్గొన్నారు

## రాయికల్ మండల ప్రజా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ ప్రసాద్ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





**రాయికల్ మండలం జులై 31( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల్ జిల్లా రాయికల్ పంచాయతీ రాజ్ ఏఈ చింత వెంకటేశ్వర ప్రసాద్ -శ్రీమతి రమ పదవి విరమణ మహోత్సవం కార్యక్రమానికి రాయికల్ ఆర్ ఆర్ గార్డెన్స్ కి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా

ఎమ్మెల్యే మాట్లాడుతూఎన్నో సంవత్సరాల పాటు నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో ప్రజలకు సేవ చేయడం అభినందనీయం.పదవి అనేది ముగిసినా, సేవ చేసే అవకాశం ఎప్పటికీ ముగియదు. వారి అనుభవం సమాజానికి ఎంతో విలువైనది.యువతకు, కొత్తగా ఉద్యోగంలో చేరే వారికి వారి సేవా ప్రస్థానం ఆదర్శంగా



నిలుస్తుంది.కుటుంబ సభ్యుల సహకారం కూడా వారి విజయానికి ఎంతో దోహదపడింది.పదవీ విరమణ అనేది విశ్రాంతి మాత్రమే కాదు, జీవితంలో కొత్త అధ్యాయానికి నాంది.మంచి ఆరోగ్యం, ఆనందం, ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నాను.రాజకీయాల్లో కూడా పదవి విరమణ ఉండాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. యువ శక్తి కి అవకాశం ఇవ్వాలని 21వయసులో చట్ట సభలో యువత ఉండేలా చట్టం తీసుకురాబోతున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య,జెడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డి,పంచాయతీ రాజ్ ఎస్ ఈ రెహమాన్,ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోర హన్మండ్లు,మాజీ ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్,మండల పరిషత్,పంచాయతీ రాజ్ అధికారులు,సర్పంచులు రాయికల్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు ,రాయికల్ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్‌ను బర్తరఫ్ చేయాలి

**డీఎస్సీ నియామకాలపై సీబీఐ విచారణ చేయించాలి**

**విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలు తక్షణం చెల్లించాలి**

**జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల డిమాండ్**

**జిల్లా అధ్యక్షులు అనంత ఆధ్వర్యంలో**

**జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌కు వినతిపత్రం అందజేత**





**అనంతపురం కలెక్టరేట్, జూలై 31,(రిపబ్లిక్ న్యూస్)**

డీఎస్సీ2025 నియామకాలపై సమగ్ర విచారణ చేయించాలని, తక్షణం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను బర్తరఫ్ చేయాలని అనంతపురం జిల్లా వైఎస్ఆర్సీపీ నేతల డిమాండ్. శుక్రవారం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌ను పార్టీ పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, సమన్వయకర్తలు శైలజానాథ్, విశ్వేశ్వరరెడ్డి, రంగయ్య, కేతిరెడ్డి పెద్దారెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నైరుతిరెడ్డి, కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, పార్లమెంట్ విభాగం రాష్ట్ర కార్యదర్శులు నార్పల సత్యనారాయణరెడ్డి, ఎల్ఎం మోహన్‌రెడ్డి, వీరా రామకృష్ణారెడ్డి, యుజవన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, మాజీ మేయర్ మహమ్మద్ వసీం, విద్యార్థి విభాగం నగర అధ్యక్షుడు కైలాష్, ఇతర వైఎస్ఆర్సీపీ నేతలు కలిశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మొదట విడుదల చేసిన మెరిట్ లిస్ట్, డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకానికి సంబంధించి బేరాలు జరిగిన వీడియో పెన్‌డ్రైవ్‌ను జాయింట్ కలెక్టర్‌కు అనంత వెంకటరామిరెడ్డి అందించారు.డీఎస్సీ నియామకాల్లో అవినీతి జరిగిన తీరును వైఎస్ఆర్సీపీ నేతలు వివరించారు.

**లోకేష్‌తో పాటు అధికార పార్టీ నేతలు డైవర్షన్ పాలిటిక్స్**

ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం అనేది నిరుద్యోగ యువత కల. ఆ కలను చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు ఛిద్రం చేశారన్నారు.మెగా డీఎస్సీ పేరుతో దగా డీఎస్సీ జరిపారు. అర్హులను పక్కన పెట్టి అనర్హులకు ఉద్యోగాలు కట్టబెట్టారని

ఆగ్రహం వ్యక్తం చేశారు.డీఎస్సీ అక్రమాలపై మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి సాక్ష్యాలతో సహా బహిర్గతం చేశారు. అదే సమయంలో అన్యాయానికి గురైన అభ్యర్థులు కూడా తమకు జరిగిన అన్యాయాన్ని స్పష్టంగా తెలియజేశారు.వాస్తవాలను గ్రహించకుండా నారా లోకేష్‌తో పాటు అధికార పార్టీ నేతలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.

నారా లోకేష్ ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతూ చర్చకు రండి అంటున్నారు. ఇటీవల డీఎస్సీ అక్రమాలతో పాటు ఫీజురీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతిపై ఇటీవల యువజన విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు విజయవంతం అయ్యాయన్నారు.

**విద్యాదీవెన, వసతిదీవెన అందించాలని డిమాండ్**

డీఎస్సీ అక్రమాలపై సాక్ష్యాఈ ఉద్యమాన్ని కొనసాగించడంలో భాగంగా ఈ రోజు అన్ని జిల్లాల్లో కలెక్టర్లకు వినతిపత్రాలు, డీఎస్సీ అక్రమాలపై ఆధారాలను అందజేశామన్నారు.జోన్1లో నవీన్ అనే వ్యక్తి ఔట్ సోర్సింగ్ ఉద్యోగి. ప్రశ్నపత్రాల తయారీలో అతని ప్రమేయం కూడా ఉంది. అతడికి మొదటి ర్యాంకు వచ్చింది. ఆ తర్వాత అతడి పేరు లేదని కోర్టుకు వెళ్లినా ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేయలేదు. టీచర్ పోస్టు కోసం బేరసారాలు జరిగిన వీడియో కూడా పెన్‌డ్రైవ్‌లో ఉంచి జాయింట్ కలెక్టర్‌కు అందజేశాం. దీనిపై కూడా సమగ్ర విచారణ చేయాలని పేర్కొన్నారు. అందులో భాగంగావిద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను బర్తరఫ్ చేసి డీఎస్సీ నియామకాలపై సీబీఐ విచారణ చేయాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.9500 కోట్లు ఉన్నాయి. తక్షణం విద్యాదీవెన, వసతిదీవెన అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇస్తామన్న రూ.3 వేల నిరుద్యోగ భృతి హామీ ప్రకారం.. గడిచిన 25 నెలలకు గాను ప్రతి నిరుద్యోగికి రూ.75 వేలను ఇవ్వాలని నాయకులతో కలిసి జేసీకి వినతిపత్రం అందజేశారన్నారు.నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. రాష్ట్రంలో డీఎస్సీ అక్రమాలకు బాధ్యత వహిస్తూ లోకేష్ రాజీనామా చేయాల్సిందే. డీఎస్సీ అక్రమాలపై వైఎస్ఆర్సీపీ ఇప్పటికే ఉద్యమ కార్యాచరణ ప్రకటించింది. ఆగస్టు 3వ తేదీ నుంచి నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు.. రిలేదీక్షలు కొనసాగిస్తామని హెచ్చరించారు.

## ఆళ్లగడ్డ తాలూకా ఉయ్యాలవాడ మండలం కాకరవాడ గ్రామంలో డోర్ టు డోర్ కార్యక్రమాన్ని చేపట్టిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.




**ఆళ్లగడ్డ జులై 31రిపబ్లిక్ న్యూస్.**

ఈ సందర్భంగా ఎమ్ ఎల్ ఏ భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన “ఇంటింటికి కూటమి ప్రభుత్వం“ కార్యక్రమంతో పాటు, ఆళ్లగడ్డ నియోజకవర్గంలో “మన భూమా మన ధీమా“ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలను ప్రత్యక్షంగా కలుస్తున్నాం. గత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూనే, గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం...గతంలో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ (గ్రా+=వా) కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యలను పరిశీలించి, దాదాపు రూ.1015 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆమోదం తెలుపుతూ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈరోజు ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో కాకరవాడ గ్రామంలో రూ.45 లక్షల వ్యయంతో చేపట్టిన రహదారి అభివృద్ధి పనులను ప్రారంభించాం. ప్రస్తుతం ఉయ్యాలవాడ మండలంలో ఆర్అండ్‌బీ శాఖ ద్వారా రూ.3.45 కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. = జమ్మలదిన్నె రహదారికి రూ.2 కోట్లు, కాకరవాడపెద్దయమ్మనూరు రహదారి అభివృద్ధికి రూ.45 లక్షలు, ఉయ్యాలవాడసుద్దమల్ల రహదారికి రూ.1 కోటి వెచ్చించి పనులు పూర్తి చేశాం.ఇంతటితో కాకుండా, గతంలో ఆమోదం పొంది వైసీపీ ప్రభుత్వంలో నిలిచిపోయిన పనులను మళ్లీ ప్రభుత్వానికి ప్రతిపాదించాం. కుందు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.6 కోట్ల ప్రతిపాదన పంపించాం. ఒంటెద్దుపల్లెకాకరవాడ రహదారికి రూ.3 కోట్లు, కాకరవాడపెద్దయమ్మనూరు రహదారికి రూ.2 కోట్లు సహా మొత్తం రూ.11 కోట్ల విలువైన ప్రతిపాదనలు ఉయ్యాలవాడ మండలానికి పంపించాం. వీటికి త్వరలోనే ఆమోదం లభిస్తుందని ఆశిస్తున్నాం.

పంచాయతీరాజ్ శాఖ ద్వారా మొదటి దశలో రూ.2 కోట్లు, రెండో దశలో రూ.2.54 కోట్లతో మొత్తం రూ.4.54 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టాం.

ఉయ్యాలవాడ మండలంలో తాగునీటి సమస్యను ముందుగానే గుర్తించి అధికారులు, గ్రామ నాయకులతో సమావేశం నిర్వహించాం. అనంతరం కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో అత్యవసర మరమ్మతుల కోసం రూ.20 లక్షలు మంజూరు చేయించి తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకున్నాం.

గతంలో వైసీపీ నాయకులు ప్రెస్‌మీట్లు పెట్టి విమర్శలు, ఆరోపణలు మాత్రమే చేసేవారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మేము చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజల ముందుకు తీసుకెళ్తూ, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం.కిందిస్థాయి పార్టీ కార్యకర్తల నుంచి ముఖ్యమంత్రి వరకు అందరూ ప్రజా సమస్యల పరిష్కారం, పరిశ్రమల ఏర్పాటు, యువతకు ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆళ్లగడ్డ నియోజకవర్గంలోనే వెయ్యికి పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని గర్వంగా చెబుతున్నాను.

ఆళ్లగడ్డను గొడవలు, హింసకు ప్రతీకగా కాకుండా అభివృద్ధి కేంద్రంగా ప్రపంచానికి పరిచయం చేయాల్సిన బాధ్యత అందరిదీ. పరిశ్రమలు రావాలంటే, పెట్టుబడులు పెరగాలంటే, యువతకు ఉద్యోగాలు లభించాలంటే సానుకూల వాతావరణం అవసరం. అందరం కలిసి ఆళ్లగడ్డ అభివృద్ధికి కృషి చేయాలి.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోంది. మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయి. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, రవాణా వంటి అన్ని సౌకర్యాలు కల్పించడంతో పదో తరగతి ఫలితాల్లో కూడా మంచి పురోగతి కనిపిస్తోంది. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

# 'వన్ మంత్ - ఫోర్ విజిట్'తో ప్రజా సమస్యల పరిష్కారానికి వేగం

**ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం చూపాలి - జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

**క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను గడువులోగా పరిష్కరించండి**

**సున్నిపెంటలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికకు విశేష స్పందన**







**నంద్యాల బ్యూరో, జూలై 31 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రజల నుంచి అందిన ప్రతి వినతిని సానుకూల దృక్పథంతో పరిశీలించి, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నిర్ణీత గడువులోగా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. 'వన్ మంత్ – ఫోర్ విజిట్' కార్యక్రమంలో భాగంగా శ్రీశైలం నియోజకవర్గంలోని సున్నిపెంట రెడ్డివారి కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్‌లు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. అందిన ప్రతి అర్జీని స్వయంగా పరిశీలిస్తూ సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడం, వారి సమస్యలను నేరుగా తెలుసుకొని వేగవంతంగా పరిష్కరించడమే 'వన్ మంత్ – ఫోర్ విజిట్' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఇప్పటికే శ్రీశైలం నియోజకవర్గంలో ఆత్మకూరు, మహానంది, వెలుగోడు మండలాలలో 900కు పైగా అర్జీలు స్వీకరించామని, వాటిలో అత్యధికంగా రెవెన్యూ, సంక్షేమం తదితర శాఖలకు సంబంధించిన సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి అర్జీపై అధికారులు బాధ్యతాయుతంగా స్పందించాలని, అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్య వాస్తవ పరిస్థితిని తెలుసుకున్న అనంతరమే నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సమస్య పరిష్కారమైన వెంటనే సంబంధిత ఉత్తర్వులు లేదా చర్యల ప్రతిని అర్జీదారునికి అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో స్వీకరించిన అన్ని వినతులను కలెక్టరేట్ బృందం డిజిటలైజ్ చేసి వెంటనే సంబంధిత శాఖలకు పంపించి నిరంతర పర్యవేక్షణ చేపడుతుందని తెలిపారు. సున్నిపెంట ప్రాంతంలో అధికంగా ఇళ్ల స్థలాలు, గృహాలు, పెన్షన్లు, విద్యుత్, తాగునీరు, రోడ్లు, డ్రెయినేజీ, ప్రాథమిక వసతులకు సంబంధించిన సమస్యలు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఇళ్ల స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను అర్హతల మేరకు పరిశీలించి, స్థలం మాత్రమే కోరిన వారి వివరాలను వేరుగా నమోదు చేయాలని, ఇల్లు మరియు స్థలం రెండూ అవసరమైన వారి ప్రతిపాదనలను ఆర్డీఓకు పంపించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సున్నిపెంటలో కొన్ని ప్రాంతాల్లో మూడు నుంచి నాలుగు ఇళ్లకు ఒకే విద్యుత్ మీటర్ ఉండటం వల్ల పేద కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు కోల్పోతున్నాయని వచ్చిన ఫిర్యాదులను ప్రస్తావిస్తూ, గతంలో కేటాయించిన గృహాల జాబితాను పరిశీలించి ప్రతి ఇంటికి ప్రత్యేక విద్యుత్ మీటర్, విద్యుత్ కనెక్షన్ కల్పించేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెస్ట్రన్ కాలనీతో పాటు ఇతర కాలనీల్లో వీధి దీపాలు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల కొరత ఉందని ప్రజలు తెలియజేశారని, సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అడవి మృగాల సంచారం దృష్ట్యా వీధి దీపాల ఏర్పాటు అత్యవసరమని పేర్కొంటూ, విద్యుత్ శాఖ, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో అంచనాలు సిద్ధం చేసి పనులు చేపట్టాలని ఆదేశించారు. సున్నిపెంట తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం రూ.15 కోట్ల వరకు నిధులు మంజూరు చేసిందని, టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భవిష్యత్తులో తాగునీటి సమస్య తలెత్తకుండా పైప్‌లైన్లు, మోటార్లు, ప్రత్యామ్నాయ నీటి వనరులను సమగ్ర ప్రణాళికతో అభివృద్ధి చేయాలని ఆదేశించారు. రోడ్లు ఉన్న ప్రాంతాల్లో డ్రెయినేజీ సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రత్యామ్నాయ కార్యాచరణ రూపొందించి డ్రెయినేజీ నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాల ద్వారా ఇప్పటికే అనేక మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామని, త్వరలో సున్నిపెంట ప్రాంత యువతకు ఉపయోగపడేలా మరో భారీ ఉద్యోగ మేళా నిర్వహించి సుమారు 500 మందికి ఉపాధి అవకాశాలు కల్పించేలా కార్యాచరణ రూపొందించాలని స్కిల్ డెవలప్మెంట్ అధికారిని ఆదేశించారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజా సమస్యలను మండల స్థాయిలోనే స్వీకరించి నెల రోజుల్లో పరిష్కరించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో జిల్లా కేంద్రానికే పరిమితమైన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాలను ఇప్పుడు ప్రజలకు మరింత చేరువ చేసేందుకు మండల స్థాయికి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. సున్నిపెంట ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే సుమారు రూ.14 కోట్లతో సిమెంట్ రోడ్ల పనులు పూర్తయ్యాయని, సీఎస్ఆర్ నిధులతో రూ.95 లక్షల వ్యయంతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం గతంలో రూ.6 కోట్లు, ప్రస్తుతం జల్ జీవన్ మిషన్ కింద మరో రూ.9.11 కోట్లు మంజూరు కావడంతో మొత్తం రూ.15 కోట్లకు పైగా నిధులు కేటాయించబడినట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా వినతులు

1) శ్రీశైలం మండలం సున్నిపెంటకు చెందిన బండె సారమ్మ తనకు ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఒంటరి మహిళ పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

2) శ్రీశైలం మండలం సున్నిపెంటలోని శ్రీశైలం కాలనీ నివాసితులు తమ కాలనీలో గత అనేక సంవత్సరాలుగా తీవ్ర తాగునీటి సమస్య నెలకొని ఉందని, దీంతో సొంత ఖర్చుతో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని తెప్పించుకోవాల్సి వస్తోందని, దీనివల్ల ఆర్థిక భారం పెరగడంతో పాటు నీటి కొరత కారణంగా చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందువల్ల కాలనీకి శాశ్వత పరిష్కారంగా రెగ్యులర్ పైప్‌లైన్ కనెక్షన్ ఏర్పాటు చేసి తాగునీటి సరఫరా కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

3) శ్రీశైలం మండలం సున్నిపెంట బండ్లబజార్‌కు చెందిన పి. శివప్రసాద్ తమ కాలనీలో విద్యుత్ స్తంభాలు లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే అడవి మృగాల సంచారం కారణంగా ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. కావున కాలనీలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

# సున్ని పెంట గ్రామంలో వన్ మంత్ ఫోర్ విజిట్"

## ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### ప్రత్యేక పిజిఆర్ఎస్ ద్వారా ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి -జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్






**నంద్యాల క్రైం, జూలై 31, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పరిధిలోని శ్రీశైల నియోజకవర్గంలోని సుండిపెంట గ్రామం నందు రెడ్డి వారి కళ్యాణ మండపంలో శుక్రవారం ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు " వన్ మంత్ ఫోర్ విజిట్" కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమం ద్వారా అధికారులు ప్రజలకు మరింత చేరువై వారి సమస్యలను పరిష్కరించేందుకు ఇది చక్కని అవకాశం అని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమం నందు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, మరికొందరు జిల్లా అధికారులు కలసి ప్రత్యేక " "ప్రజాసమస్యల పరిష్కార వేదిక "ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించారు. అధికారులు వారి వారి శాఖల వారీగా ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి ఫిర్యాదులు స్వీకరించి అక్కడికక్కడే పరిష్కారమయ్యే సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించడంతోపాటు మరికొన్నింటినీ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కరించే దిశగా కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై అధిక ప్రాధాన్యత నిస్తోందని ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి అవసరమైన చోట క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరిస్తారని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించడం జరుగుతుందని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల

## సర్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి

**క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణకు ఆగస్టు 30 వరకు అవకాశం**

**రాజకీయ పార్టీల సహకారం కోరిన కలెక్టర్ డా. ఏ. సిరి**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 31)**
జిల్లాలో ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఏఆర్/సర్) ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాపై క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరించే ప్రక్రియ కొనసాగుతోందని, ఆగస్టు 30వ తేదీ లోపు అర్హులైన ఓటర్లు తమ దరఖాస్తులను సమర్పించుకోవచ్చని వెల్లడించారు. కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలో పేరు లేని అర్హులైన వ్యక్తులు నిర్దేశిత ఫారంలో దరఖాస్తు చేసుకుని తమ పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే ఓటర్ల వివరాల్లో మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను కూడా నిర్ణీత గడువులోగా సమర్పించవచ్చని చెప్పారు. మరింత పారదర్శకంగా, తప్పులులేని ఓటర్ల జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీలు చురుకుగా పరిశీలించి తమ సూచనలు, అభ్యంతరాలను సమర్పిస్తూ ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి ప్రసాద్, భారతీయ జనతా పార్టీ ప్రతినిధి సాయి ప్రదీప్, సీపీఐ ప్రతినిధి రాజశేఖర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి షరీఫ్, జనసేన పార్టీ ప్రతినిధి మంజునాథ్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బజారన్న తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఆర్ఎస్ఐ ఓ మహిళపై దాడి

### బెదిరిస్తున్నారంటూ వివాహిత ఆవేదన -పోలీసు ఉన్నతాధికారులు న్యాయం చేయాలని విజ్ఞప్తి




**అనంతపురం క్రైమ్, జూలై 31,(రిపబ్లిక్ న్యూస్):**
పోలీసు శాఖలో ఎన్నో సంవత్సరాలు పనిచేసి పదవీ విరమణ పొందిన వ్యక్తి నుంచి తాము తీవ్ర వేధింపులు ఎదుర్కొంటున్నామని అనంతపురం నగరానికి చెందిన ఓ వివాహిత ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం దుర్భాషలాడడం, బెదిరించడం వంటివే కాక మహిళ అని కూడా చూడకుండా తమ పై దాడి చేశారంటూ ఆమె మీడియా ఎదుట వాపోయారు. పోలీసు ఉన్నతాధికారులు తమకు రక్షణ కల్పించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

**వేధింపులతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యా**

ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ అనంతపురం నగరంలోని రాంనగర్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌లో తమ కుటుంబం నివాసం ఉంటోంది. అదే అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న రిటైర్డ్ ఆర్ఎస్ఐ రామకృష్ణ, ఆయన కుటుంబ సభ్యులు గత కొన్నేళ్లుగా వివిధ కారణాలతో తమను వేధిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా వంటింటి నుంచి వచ్చే గ్యాస్ వాసన, వంట పొగ వంటి కారణంగా తరచూ గొడవలకు దిగడం, అసభ్య పదజాలంతో దూషించడం నిత్యకృత్యంగా మారిందన్నారు. తాము పలుమార్లు సంయమనంతో సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ప్రయత్నించినప్పటికీ ఎలాంటి మార్పు రాలేదని తెలిపారు. వేధింపులు క్రమంగా పెరిగి తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేశాయని, ఇటీవల జరిగిన ఘర్షణలో తనపై దాడి చేశారని తెలిపారు.

ఈ ఘటనతో తీవ్ర మనోవేదనకు గురై మీడియా ముందుకు వచ్చి జరిగిన విషయాలను వెల్లడిస్తున్నట్లు చెప్పారు.

ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించాల్సిన వ్యక్తే పదవీ విరమణ అనంతరం ఇలా ప్రవర్తించడం బాధాకరమని బాధితురాలు పేర్కొన్నారు. మహిళ అని చూడకుండా ఆయన వ్యవహార శైలి తీవ్ర మనోవేదన గురిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా సీసీటీవీ దృశ్యాలు, ఇతర ఆధారాలను పరిశీలించి, తమ కుటుంబానికి రక్షణ కల్పించాలన్నారు. అనంతరం రిటైర్డ్ ఆర్ఎస్ఐ, ఆయన కుటుంబ సభ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆమె విజ్ఞప్తి చేశారు.



మహిళపై దాడి చేసిన సిసి పుటేజ్

## హంద్రీ నది పరివాహక ప్రాంతంలో

# ఆక్రమణలపై ఉక్కుపాదం

**ఆక్రమణలను పూర్తిగా తొలగించాలని అధికారులకు జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆదేశం**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 31)**హంద్రీ నది పరివాహక ప్రాంతంలో ఉన్న అన్ని ఆక్రమణలను పూర్తిగా తొలగించి, భవిష్యత్తులో ఎలాంటి అక్రమ నిర్మాణాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నీటి వనరులు, చెరువుల ఆక్రమణలకు సంబంధించి జిల్లా స్థాయి వాచ్‌డాగ్ కమిటీ సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా హంద్రీ నది పరివాహక ప్రాంతంలో ఆక్రమణల నివారణ, భవిష్యత్తులో అక్రమ నిర్మాణాల నియంత్రణపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఇప్పటికే నీటిపారుదల శాఖ అధికారులు హంద్రీ నది సరిహద్దులను గుర్తించి పోల్స్ ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. గుర్తించిన ఆక్రమణలన్నింటినీ ఎలాంటి ఆలస్యం లేకుండా తొలగించాలని, భవిష్యత్తులో చిన్నపాటి ఆక్రమణ కూడా జరగకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఎమ్మిగనూరు, ఆదోని మున్సిపాలిటీల పరిధిలో హంద్రీ నది ప్రాంతంలో ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించి, ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే హంద్రీ నది పరివాహక ప్రాంతంలో ఎలాంటి కొత్త నిర్మాణాలు చేపట్టకుండా రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేసి అక్రమ నిర్మాణాలను ప్రారంభ దశలోనే అడ్డుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com